వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 2, ఫిబ్రవరి 2024 16 పేజీలు




## రూ.47.66లక్షల కోట్లతో
# కేంద్ర బడ్జెట్ ఆమోదం

### పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

*వరంగల్ ప్రభాతవార్త :*

రెండు నెలల్లో జరుగనున్న లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా ప్రధాని మోదీ సర్కారు మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టంది. ఎలాంటి వాతలు, ధరల పెంపు లేకుండా ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామర్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓటాన్ అకౌంట్ పద్దును పార్లమెంట్‌లో గురువారం ప్రవేశపెట్టారు. బడ్జెట్ పరిమాణం మొత్తం

# అసమ్మతులు అవిశ్వాసాలు





- మునిసిపాలిటీల్లో రసవత్తర రాజకీయాలు
- గులాబీదళంలో రేపుతున్న అవిశ్వాసల చిచ్చు
- అదునుకోసం వేచి చూస్తున్న నేతలు
- జిల్లాలో మారుతున్న రాజకీయ పరిణామాలు
- జిల్లా అధ్యక్షుడు అరూరికి కష్టకాలమే!

*వరంగల్, ప్రభాతవార్త :*

జిల్లాలో పురపాలికల్లో అవిశ్వాస తీర్మానాల అలజడి కొనసాగుతోంది. అసంతృప్త కౌన్సిలర్లు సొంత పార్టీ చైర్‌పర్సన్‌ల పైనే ఈ తరహా తీర్మానాలకు సిద్ధమవు తుండగా, మరోవైపు రాష్ట్రంలో మారిని ప్రభుత్వం నేపథ్యంలో పురపాలక సంఘాల కౌన్సిలర్లు, నగరపాలక సంస్థ కార్పొరేటర్లు రాజకీయ భవిష్యత్తుకు కొత్త బాటలు వేసుకునే ప్రయత్నంలో రాజకీయం చేయడం మరింత ఊతమిస్తోంది. సుమారు మూడేళ్లుగా ఎదురుచూసిన నేతలు అవిశ్వాస తీర్మానాల నోటీసులు ఇస్తూ వేగం పెంచారు. మంగళవారం నర్సంపేట మునిసిపాలిటీలో చైర్‌పర్సన్‌పై కౌన్సిలర్లు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం తీవ్ర అలజడి మొదలైంది. ఇక్కడ బీఆర్‌ఎస్ చైర్‌పర్సన్‌పై ఆ పార్టీకి చెందిన కౌన్సిలర్లే తీర్మానాన్ని ప్రతిపాధించడం గమనార్హం. అలాగే బీఆర్‌ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు జిల్లాలో పార్టీలో జరుగుతున్న అంతర్గత కలహాలను నియంత్రించడంలో విఫలమయ్యారనే ఆరోపణలు వినవస్తున్నాయి.

**అంతర్గత విభేదాలతో..**

జిల్లాలో రెండు మునిసిపాలిటీలైన నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ నగరపాలక సంస్థలు బీఆర్‌ఎస్ ఆధీనంలోనే ఉన్నాయి. కౌన్సిలర్లు, కార్పొరేటర్ల మధ్య అంతర్గత విభేదాలతో పాటు చైర్‌పర్సన్‌లను దక్కించుకునే క్రమంలో కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్ల మద్దతు కూడగట్టుకుంటున్నారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడంతో అవిశ్వాస తీర్మానాల కోసం గతంలో ఇచ్చిన నోటీసులపై చర్యలు



కారు హ్యాండిచ్చేందుకు కౌన్సిలర్లు రెడీ

వివరాలు 2లో..



## ఎస్పీ ముందు లొంగిపోయిన....
# మావోయిస్టు దంపతులు

- జనజీవన స్రవంతిలో కలవండి
- లొంగిపోయిన నక్సల్స్‌కు అండగా ఉంటాం
- ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్


*ములుగు, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఓఎస్‌డి అశోక్ కుమార్ ల ముందు మావో యిస్టు పార్టీకి చెందిన దంపతులు బుధవారం లొంగిపోయారు. భద్రాద్రి జిల్లా చర్ల మండలం బూర్గం పాడు గ్రామానికి చెందిన నుపభీమ అలియాస్ సంజు, అతని భార్య ముచ్చకి దుల్గో అలియాస్ సోని దంపతులు మావోయిస్టు పార్టీ సిద్దాం తాలకు విసిగిపోయి లొంగిపోయినట్లు ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు. సంజు అనే వ్యక్తి....

వివరాలు 16లో..

## 'పరకాల ప్రగతిపై'
# ఎమ్మెల్యే రేవూరి ఫోకస్

- అవినీతిరహితపరిపాలనే ధ్యేయంగా అడుగులు
- వివిధ శాఖల అధికారులతో రివ్యూలు
- ప్రజలతో మమేకం, పారదర్శకమైన సుపరిపాలన అందించడమే లక్ష్యం
- వివాదరహితుడిగా, సౌమ్యుడిగా రాష్ట్ర స్థాయిలో పేరుప్రతిష్టలు
- గతంలో నర్సంపేట నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత ఆయన సొంతం
- పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవలందిస్తా
- పాలకున్ని కాదు సేవకున్ని
- ప్రభాతవార్తతో రేవూరి



2లో..

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

వివాదాలకు దూరం.. అవినీతి, సుపరిపాలన అందించడమే కాకుండా సౌమ్యుడిగా నియోజకవర్గ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా భావించే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఆదర్శ ఎమ్మెల్యేగా నిలిచిన నాటి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోనే కాకుండా తెలంగాణలో వివాద రహితుడిగా పేరున్న మహోన్నతమైన వ్యక్తి అని చెప్పక తప్పదు. 1994కు ముందు ఓరుగల్లు జిల్లాలోని నర్సపేట నియోజక వర్గం ఒకప్పుడు కమ్యూనిస్టులకు

## ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపునకు
# ప్రణాళికలు



### సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు



*భూపాలపల్లి, ప్రభాతవార్త*

భూపాల పల్లి ఏరియా గనులలో ఉత్పత్తి, ఉత్పాదకతల సామార్థ్యంను పెంచుటకు ప్రణాళికలను రూపోందించటం జరిగిందని సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. జీఎం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెలలో 4.77 లక్షల టన్నులకు గాను 4.13 లక్షల టన్నులు చేసి 87 శాతం నమోదు చేయటం జరిగిందన్నారు. గడచిన జనవరి మాసంలో కేటికే 1లో 26000 టన్నులకు గాను 17195, కేటికే 5లో 33000 కు 17109, కేటికే 6లో 19000 కు 9423, కేటికే 8లో 39000కు 14327, అండర్ గ్రౌండ్‌లో 117000కు 58048, కేటికే ఓసీపీ 02లో 160000కు 169429, కేటికే ఓసీపీ 03లో 200000

# అసమ్మతులు.. అవిశ్వాసాలు

**మొదటి పేజీ తరువాయి**

తీసుకోవాలని పలువురు పురపాలక ఉన్నతాధికారులకు ఫిర్యాదు లిస్తు న్నారు. అలాగే స్థానిక పరిస్థితులతో పాటు ఎమ్మెల్యేలు మారడం వంటి పరిస్థితులతో కౌన్సిలర్లు పంతం నెగ్గించుకునే దిశగా ప్రయ త్నిస్తు న్నారు. జిల్లాలోని మూడు నియోజక వర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలవడంతో కొందరు బీఆర్ఎస్ కౌన్సిలర్లు సొంత ప్రయో జనం కోసం కాంగ్రెస్ వైపు చూస్తుండటం కూడా సమీకరణాల్లో మార్పునకు ఊతమిస్తోంది. తాజాగా వరంగల్ నగరపాలక సంస్థలో ఆరుగురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ చేరగా, మరికొందరు కూడా అటువైపు అడుగులు వేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. అప్పట్లో అధికారం అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌన్సిలర్లను నియంత్రించారు. ఇప్పుడు వారు మాజీలు కావడంతో ఎవరిని నియంత్రించలేక పోతున్నారని వాదనలు వినవస్తున్నాయి.

**కొత్త సర్కారు రావడంతో..**

జిల్లాలో నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ పురపాలికలు ఉన్నాయి. 2020 జనవరిలో జరిగిన మునిసిపాలిటీ ఎన్నికల్లో అన్ని చోట్ల బీఆర్ఎస్ పార్టీ 'పుర' పీఠాలను కైవసం చేసుకుంది. వీరి పదవీకాలం 2025 జనవరి 27 వరకు ఉంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. జిల్లాలోని మూడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలు వడంతో వారు ఇదే అదనుగా పురపాలిక చైర్మన్లపై అవిశ్వాసం ప్రవేశపెడుతున్నారు.

**మునిసిపాలిటీల్లో ముసలం**

జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట, వరంగల్‌లో సొంత పార్టీ బీఆర్ఎస్ కౌన్సిలర్లే ఆ పార్టీ చైర్పర్సన్‌పై తిరుగుబావుటా ఎగురవేస్తున్నారు. తాజాగా నర్సంపేటలో మంగళవారం జరిగిన పురపాలక సంఘం అవిశ్వాస తీర్మానం బీఆర్ఎస్ పార్టీలో ముసలం లేపింది. ఆ పార్టీకి చెందిన వైస్‌చైర్మన్, మరో 12 మంది కౌన్సిలర్లు పార్టీని వీడుతున్నట్లు మంగళవారం సాయంత్రం ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచే నర్సంపేట మునిసిపాలిటీలో లుకలుకలు చోటుచేసుకున్నాయి. తాజాగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, చైర్పర్సన్ గుంటి రజని ఒంటెత్తు పోకడలతో వారంతా రాజీనామా చేస్తున్నామని మంగళవారం ప్రకటించడం పార్టీ శ్రేణుల్లో కలవరం రేపుతోంది.

**వర్ధన్నపేట ఇదే తీరు..**

వర్ధన్నపేట మునిసిపాలిటీలో 12 మంది కౌన్సిలర్లు ఉన్నారు. ఇందులో 9 మంది కౌన్సిలర్లు మునిసిపల్ చైర్పర్సన్ అంగోతు అరుణపై అవిశ్వాస తీర్మాణం పెట్టాలంటూ జనవరి 11న కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో వర్ధన్నపేటలో అవిశ్వాసం కూడా పార్టీ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్‌కు ఇబ్బందిగా మారింది. సొంత పార్టీ వారిపైనే అవిశ్వాసం పెట్టడంతో ఆయనను టెన్షన్ పెట్టిస్తోంది.ఇదే తీరు వరంగల్ మునిసిపాలిటీల్లో ఉంది. లోక్‌సభ ఎన్నికల వేళ.. జిల్లాలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# పరకాల ప్రగతిపై ఎమ్మెల్యే రేవూరి ఫోకస్

**మొదటి పేజీ తరువాయి**

కమ్యూనిస్టులకు కాంగ్రెస్ మధ్య పచ్చని గడ్డి వేస్తే బగ్గున మండే రోజులవి, ప్రతి రోజు రాజకీయ కక్షలతో దాడులు, ప్రతిదాడులతో అసెంబ్లీ నియోజకవర్గం అట్టుడికేది. అసెంబ్లీ టైగర్‌గా పేరొందిన ఎంసిపిఐయు నేత, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మద్దికాయల ఓంకార్, కాంగ్రెస్ కురువృద్ధుడు స్వర్గీయ పెండెం కట్టయ్య మధ్య జరిగిన వర్గ పోరులో ఎందరో కార్యకర్తలు అమరులయ్యారు. కమ్యూనిస్టు కాంగ్రెస్ అల్లర్లే కాకుండా నక్సలైట్ ఉద్యమం నాడు నర్సంపేట నియోజకవర్గంలో బలంగా ఉండేది. అలాంటి సమయంలో సౌమ్యుడిగా వివాద రహితుడిగా పేరున్న దుగ్గొండి మండలం రేవూరి ప్రకాష్‌రెడ్డి నాడు రైల్వే కాంట్రాక్టర్‌గా ఉన్న రేవూరిని తెలుగుదేశ ప్రభుత్వం నర్సంపేట నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించగా ఐదు సార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలిచిన ఓంకార్‌పై నాడు తెలుగుదేశం బరిలో నిలిచింది. కమ్యూనిస్టు కోటలను బద్దలు కొడుతూ నర్సంపేట నియోజకవర్గంపై తెలుగుదేశం జెండా ఎగురవేసిన ఘనత నాడు రేవూరికే దక్కింది. స్వల్ప మెజార్టీ కేవలం 87 ఓట్లతో గెలిచిన రేవూరి నిత్యం రాయలసీమ ఫ్యాక్షనిజాన్ని తలపించే నియోజకవర్గాన్ని శాంతియుతంగా తీర్చిదిద్దడమే కాకుండా నర్సంపేటను అభివృద్ధి పథంలో నడిపించారనే పేరున్న రేవూరి మచ్చలేని ఎమ్మెల్యేగా ఎదిగి హ్యాట్రిక్ అధిరోహించారు. కాగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఓటమిపాలైన రేవూరి తెలుగుదేశంలో కొనసాగుతుండగా మహాకూటమి అభ్యర్థిగా వరంగల్ పశ్చిమ నుండి బరిలో నిలిచారు. కూటమి అభ్యర్థిగా 40వేల ఓట్లను సాధించి బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ చేతుల మీదుగా ఓటమి పాలయ్యారు. అనంతరం బిజెపిలో చేరారు. నర్సంపేట నియోజకవర్గంలో బిజెపి అభివృద్ధికి కృషి చేస్తున్న సమయంలో తెలంగాణ పిసిసి అధ్యక్షుడు ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డితో ఉన్న సాన్నిహిత్యంతో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పరకాల నుండి బరిలో దిగాలని రేవంత్‌రెడ్డి స్వయంగా రేవూరిని పిలువడం అతి తక్కువ సమయంలో ఎన్నికల్లో 18 రోజుల లోపే కాంగ్రెస్‌లో చేరడం కాంగ్రెస్ నుండి టిక్కెట్ పొంది మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిపై ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి చరిత్ర సృష్టించాడు. గెలుపొందిన వెనువెంటనే నియోజక వర్గ అభివృద్ధిపై రేవూరి దృష్టి సారించారు. కాగా గతంలో పరకాల నియోజక వర్గంలో జరిగిన అవినీతి భూభాగోతాలపై దృష్టి సారించడమే కాకుండా పలు శాఖల అధికారులతో అటు పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు లోను హన్మకొండ ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో వివిధ శాఖల అధికారులతో నిత్యం రివ్యూ నిర్వహిస్తూ గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పరిపాలనలో జరిగిన అవినీతి, అభివృద్ధిపై ఉన్నత ధికారులతో సమీక్ష నిర్వ హిస్తూనే అభివృద్ధిపై ఫోకస్ పెట్టారు. గెలిచిన అనతికాలంలోనే పరకాలలో జరిగిన భూభాగోతాలు సంగెం, గీసుగొండ మండలాల పరిధిలోని ఒరుగల్లు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు పురోగతిపై ఎమ్మెల్యే రేవూరి ఇటీవలనే హన్మకొండ రెవిన్యూ గెస్ట్‌హౌజ్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సంగెం మండల అన్నదాతల ఫిర్యాదులు ఓవైపు, వార్త పత్రికలో వస్తున్న కథనాలపై స్పందించిన ఎమ్మెల్యే రేవూరి సంబంధిత అధికారులతో లోతుగా అధ్యాయనం చేసేందుకు కసరత్తు ముమ్మరం చేశారు. పరకాల మండలం పోచారంలో ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై దృష్టి సారించి భూములను పరిశీలించి రెవిన్యూ అధికారులను అన్యాక్రాంతమైన భూముల వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. అంతేకాకుండా మినిమేడారంగా పిలువబడుతున్న ఆత్మకూరు మండలం అగ్రంపాడు సమ్మక్క-సారలమ్మ జాతరపై ప్రత్యేక దృష్టిపెట్టి మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి జాతర అభివృద్ధి కోసం 59లక్షల పై చిలుకు నిధులను విడుదల చేయించారు. పార్టీలకు అతీతంగా ఇటీవల నియోజకవర్గంలోని పలు మండలాల నుండి సర్పంచ్‌ల పదవీకాలం పూర్తికావడంతో ఆయా మండలాల ఎంపిడివోల విజ్ఞప్తుల మేరకు సర్పంచ్‌ల వీడ్కోల సమావేశాల్లో పాల్గొని గీసుగొండ, సంగెం, ఆత్మకూరు, దామెర, పరకాల మండలాల సర్పంచ్‌ల సన్మాన సభలో పాల్గొని సర్పంచ్‌లను సన్మానించి ఎమ్మెల్యే రేవూరి ఔన్నత్యాన్ని చాటుకున్నారు. కాగా సంగెం, గీసుగొండ, దామెర మండలాల్లో ఎంపిడివోల విజ్ఞప్తి మేరకు సర్పంచ్‌ల వీడ్కోల సన్మాన సభల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే సమావేశంలో బిఆర్ఎస్ సర్పంచ్‌లు పాల్గొనవద్దని బిఆర్ఎస్ పెద్దలు అడ్డుకోవడంపై



ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సంగెం, గీసుగొండ సమావేశాల్లో బిఆర్ఎస్ కుట్ర కుతంత్రాలను బట్టబయలు చేయడమే కాకుండా ఆయా మండల ఎంపి డివోలకు వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ రాజకీయాలు ఉంటే ఎన్నికలప్పుడే చూసుకోవాలని ప్రజాప్రతినిధులైనా సర్పంచ్ స్థాయి నుండి ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి వరకు పాలకులు కాదని, ప్రజల సేవకులని గుర్తుంచుకోవాలన్నారు. పార్టీగా కాకుండా ఎమ్మెల్యే పదవికి గౌరవం ఇవ్వాలని, తనకు గౌరవం ఇవ్వని ప్రతిపక్ష నేతలు సర్పంచ్‌ల విజ్ఞతకే వదిలేస్తున్నానని ఎమ్మెల్యే రేవూరి వివారం వ్యక్తం చేశారు. పార్టీలకతీతంగా తాను నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని తేడాలు వస్తే అధికారుల తాట తీస్తానని హెచ్చరించడం గమనార్హం. ఈ సందర్భంగా పలు విషయాలపై హన్మకొండ ప్రభాతవార్తప్రతినిధితో గురువారం ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు సుపరిపాలన అందించడమే తన లక్ష్యమని పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ గతంలో తాను ఎమ్మెల్యేగా పనిచేసిన నర్సంపేట నియోజకవర్గానికి ధీటుగా పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ప్రగతి పథంలో నడిపిస్తానని స్థానిక మంత్రుల సహకారంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో తాను నియోజకవర్గ ప్రజలకు పాలకునిగా కాకుండా సేవకునిగా నియోజకవర్గ అభివృద్ధిపై నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రభాతవార్తకు తెలిపారు.

## అడవుల్లో చెత్తా చెదారం ఏమిటో ..?

**-భక్తులకు వద్ద వసూళ్ళకు దిగిన ఉన్నతాధికారులు**

**-ఆ డబ్బులన్ని ఏం చేస్తున్నట్లో .. అధికారుల దురాఘతం**

**-అడవిలో చిన్న పొయ్యి రూ.50, పెద్ద రూ.100లు వసూళ్ళు?**

**-ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన తెర వెనుక బాగోతం**

**-బహిర్గతంగా చెక్‌పోస్టులలో వాహనాల వద్ద వసూలు**

**మేడారం, ప్రభాతవార్త :**



అడవుల్లో చెత్తాచెదారం పడ వేయడం అటు ఉంచితే పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని చెప్పున్న ఫారెస్టు అధికారుల అంతర్యం ఏమిటో అని పలువురు భక్తులు, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. పస్ర నుండి మొదలుకొని మొండ్యాల తోగు, జలగలంఛ, తాడ్వాయం సమీపంలో కామారం సమీపంలోని సారలమ్మ గుడి అడవిలో తాడ్వాయి మేడారం మధ్యలో అటవి ప్రాంతంలో వంటవార్పు చేసుకునే భక్తులు వ్యర్ధ పదార్థాలను వదిలివేస్తున్నారు. అంతకాకుండా తినగా మిగిలిన పదా ర్థాలు, మేకలు, కోళ్ళ చర్మలు, ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు వదిలివేసి వెళ్తున్నారు. దీంతో అటవీ ప్రాంతం అంతా పారిశుధ్య కాలుష్యం వెద జల్లబడి ఉంటుంది. ఈ క్రమంలో పర్యావరణానికి విఘాతం వాటిల్లుతుందని, మానవ మనుగడకు దోహదపడే అడవులు కాలుష్యమయం అవుతు న్నాయని, ఫారెస్టు అధికారులు చెప్పున్నారు. అటవీలో పడవేసే చెత్తాచెదారాన్ని తొలగించేందుకు కూలీలను ఏర్పాటు చేసినట్లు వాళ్ళతో చెత్తాచెదారాన్ని ఏరివేస్తున్నామని చెప్పున్నారు. అది ఎంత వరకు సాధ్యపడుతుందో ఆశ్చర్యం వేస్తుంది. ఇదిలా ఉండగా మొండ్యాలతోగు, కామారం సమీపంలోని మేడారం వెళ్ళే రోడ్డుకు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా అడవిలో వంట వార్పు చేసుకుని మేడారం వచ్చిన భక్తుల వద్ద చిన్నపొయ్యిలు ఏర్పాటు చేసుకున్నట్లయితే రూ.50లను, పెద్ద పొయ్యి పెట్టి వంటలు చేసుకున్నట్లయితే రూ.100లను అడుగుతున్నారని భక్తులు అంటున్నారు. భక్తులు వంటవార్పు కోసం అడవిలో విడిది చేయగా పడవేసిన వ్యర్ధపదార్థాలను, ప్లాస్టిక్ కవర్‌లను పడవేస్తున్నట్లు, అందుకోసమే ఈ డబ్బులను పర్యాటకుల దగ్గర వసూలు చేస్తున్నామని తెలుపుతున్నారు. కానీ అడవుల్లో భక్తులు పడవేసిన చెత్తాచెదారాన్ని తొలగించడం లేదు. ఎక్కడి చెత్త అక్కడే వెదజల్లబడి ఉంటుంది. ఇప్పటికైనా పర్యాటకుల వద్ద నుండి వసూళ్ళ చేసిన డబ్బులతో అడవిలో పడవేసిన చెత్తాచెదారం తొలగించాలని కోరుతున్నారు.

## పురుగుమందు సేవించిన వ్యక్తి చికిత్స పొందుతు మృతి

**గార్ల, ఫిబ్రవరి1 ప్రభాతవార్త:**

భార్య,భర్త,ల మధ్య గొడవలు రావడంతో మనస్థాపానికి గురైన వ్యక్తి పురుగుల మందు సేవించి ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందిన విషాదసంఘటన మండ లంలో చోటుచేసుకుంది. ఎస్సై ఎన్ జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి సీతంపేట పంచాయితీ అంకన్నగూడెం గ్రామానికి చెందిన ఇస్లావత్ శ్రీను(48) గత కొన్నాళ్ళ నుండి భార్య భర్త,ల మధ్య గొడవలు రావడంతో మనస్పర్ధలు ఏర్పడి ఈక్రమంలో మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించినట్లు, కుటుంబ సభ్యులు మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రి తరలించి చికిత్స అందించగా చికిత్స పొందుతు బుధవారం సాయంత్రం మృతి చెందినట్లు మృతుడి కుమారుడు ఇస్లావత్ వంశీక్యాణ్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి

**నల్లబెల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



ప్రమాదవ శాత్తు విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన నల్లబెల్లి మండలం లోని రేలకుంట గ్రామంలో చోటు చేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం గ్రామానికి చెందిన వాంకుడోతు బాలు వ్యవసాయ పనుల నిమిత్తం తన వ్యవసాయ భూమికి తీసుకెళ్లిన దుక్కిటెద్దులను మధ్యాహ్నం వేల మేతకోసం వదిలాడు. ఈ నేపథ్యంలో మేత కోసం వెళ్లిన దుక్కిటెద్దు సమీపాన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పక్కకు మేత మేస్తూ ముందుకు వెళ్లడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. దుక్కిటెద్దు విలువ సుమారు 80వేలు ఉంటుందని బాధిత రైతు, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యాంతమయ్యారు.

# గట్టమ్మ టెండర్ ప్రక్రియ ఎందుకు నిలిపివేశారో లిఖిత పూర్వకంగా తెలుపాలి

## ప్రైవేటు వ్యక్తుల ఆదాయంలో అధికారుల వాటా ఎంత ? మంత్రి సీతక్క స్పందించి సమస్యను తీర్చాలి, జాకారం సర్పంచ్ దాసరి రమేష్



*ములుగు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :*
గట్టమ్మ టెండర్ ప్రక్రియ ఎందుకు నిలిపివేశారో అధికారులు లిఖిత పూర్వకంగా తెలియజేయాలని జాకారం సర్పంచ్ దాసరి రమేష్ అన్నారు. జాకారం గ్రామపంచాయతీ పరిధిలోని గట్టమ్మ దేవాలయం కు గత 40 సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ సేవలందిస్తూ దేశం నలుమూలల నుండి వచ్చే భక్తులకు గట్టమ్మ ప్రాంతంలో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, రాత్రిపూట విద్యుత్ లైట్ల అలంకరణ వంటి సౌకర్యాలు అందిస్తూ మేడారం సమ్మక్క సారలమ్మ లను దర్శించుకునే భక్తులు గట్టమ్మ తల్లిని దర్శించుకొని తృప్తిగా వెళ్లేటట్లు సౌకర్యాలను అందిస్తున్నామని ఆయన పేర్కొ న్నారు. తల్లులకు మొక్కుకున్న కొబ్బరికాయలు, పసుపు, కుంకుమ, అమ్మవారి ప్రసాదాల లాంటివి లభించే విధంగా గ్రామపంచాయతీ టెండర్ల ద్వారా షాపులు నిర్వహించి భక్తులకు సేవలందించే కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. అదే విధంగా ఈ సారి కూడా పంచాయతీ రాజ్ అధికారులచే ఆమోదం పొంది టెండర్ ప్రక్రియను నిర్వహిస్తున్న క్రమంలో కావాలిన అధికారులు తలదూర్చి గ్రామపంచాయతీ నిధులకు గండి కొడుతూ ప్రైవేటు వ్యక్తులకు ఆదాయం సమకూర్చే విధంగా సహకరిస్తున్నారని, ఈ విషయంలో వారికి ఎంత వాటా వస్తుందో అర్ధం కాని విధంగా ఉందని సర్పంచ్ రమేష్ ఆరోపించారు. గట్టమ్మ దేవాల యాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకుని విలీనం చేస్తున్నా మంటూ చెబు తున్నారని, ఇది హాస్యాస్పదంగా ఉందని, ఎందు కంటే ఎన్నో రకాల దేవాల యాలు ఉండగా, ఒక్క గట్టమ్మ దేవాలయాన్నే టార్గెట్ చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో మంత్రి సీతక్క చొరవ చూపి సమస్యను పరిష్కరించే దిశగా కృషిచే యాలని ఆయన పేర్కొన్నారు. సీతక్క ఈ సమ స్యను పరిష్కరించాలనే ఆలోచన రాక పోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు. వెంటనే స్పందించి అధికారులను సమన్వయ పరిచి సమస్యను పరిష్కరించాలని లేనట్లయితే జాకారం గ్రామస్థులం అందరూ ఉద్యమం చేయాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు

## సిఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి సీతక్కకు పాలాభిషేకం

*ములుగు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బందికి పే స్కేల్ అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సమాచారం ఇచ్చినందున వారికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాక్ గౌరవ అధ్యక్షులు మాలోతు రాజు, జేఏసీ చైర్మన్ సునీత, ప్రధాన కార్యదర్శి రామయ్య, సహాయ చైర్మన్‌లు కిశోర్, సురేష్, బాలయ్య, గణేష్, రాజేశ్, కరుణాకర్, సహాయ ప్రధాన కార్యదర్శులు చక్రపాణి, విజయ లక్ష్మీ, ప్రచార కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వివిధ గ్రామాలకు ఇన్చార్జి గెజిటెడ్ స్పెషల్ ఆఫీసర్స్ వీరే

*ప్రభాతవార్త, ఎల్కతుర్తి:*



మంలంలోని 19 గ్రామపంచాయతీలకు సర్పంచుల పదవి విరమణ పొందిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం గెజిటెడ్ హోదా కలిగిన స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ గ్రామా సచివాలయాలకు నియమిస్తూ ఎల్కతుర్తి మండల కేంద్రానికి స్పెషల్ ఆఫీసర్‌గా తూర్పాటి సునీత ఎంపీడీఓ ఫోన్ నెం:92814 79604, ఆరేపల్లి డి.స్రవంతి ఏఈ ఆర్ అండ్ బి ఫోన్ నెం:బి7382744339, బావూ పెట్ డి.స్రవంతి, చింతపల్లి సిహెచ్.రవి ఎంపీవో పంచాయతీరాజ్ 94419 39376, దామెర సిహెచ్.రవి ఎంపీఓ , దండేపల్లి ఎంఎ హర్షద్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ 97011 93545, గోపాల్పూర్ బద్రు ఏఆయక్ డిప్యూటీ తహసిల్దార్ 967600 7567, గుంటూరు పెల్ల ఎ.జగత్ సింగ్ తహసిల్దార్ 96524 02601, ఇంద్రనగర్ బద్రు నాయక్ డిటి జగన్నాథ్ పూర్, డి.దీపిక వెటర్నరీ సర్జన్ 9410908617, జీలుగుల డి.దీపిక వెటర్నరీ సర్జన్, కేశపూర్ మండ రాజకుమార్ అగ్రికల్చర్ ఆఫీసర్ 7288894102, కోతుల నడుమ ఎం.సారంగపాణి, అసిస్టెంట్ సెరికల్చర్ ఆఫీసర్ 9949257688, పెంచికల్పేట్ డి.సుభాష్ రెడ్డి, ఏఈ పంచాయతీరాజ్ (ఆర్‌డబ్ల్యూఎస్) 9849379590, శాంతినగర్ బద్రు నాయక్ డిప్యూటీ తహసిల్దార్, సూరారం మండ రాజ్ కుమార్అగ్రికల్చర్ ఆఫీసర్ 72888 94102, ఏ.జగత్ సింగ్ తహసిల్దార్ 96524 02601, వల్లభాపూర్ రోజా రాణి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ 76609 56525, ఈసారి రవీందర్ ఎడ్యుకేషన్ ఆఫీసర్(ఎంఈఓ) 701321 9251 ఎల్కతుర్తి మండలానికి స్పెషల్ ఆఫీసర్‌లుగా జిల్లా కలెక్టర్, డిఎల్‌పీఓ ప్రభుత్వ ఆదేశాల మేరకు వీరిని ఆయా గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్‌గా ఏర్పాటు చేసినట్లు మండల ఎంపీడీఓ నోడల్ అధికారి టి.సునీత ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఏటూర్‌నాగారం గ్రామ పంచాయతీగా ప్రత్యేక అధికారిగా టివి. దామోదర స్వామి

*ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:*



ఏటూర్‌నాగారం మేజర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా టివి. దామోదర స్వామి (ఎవొ. ఐటిడిఎ ) ను నియమిస్తూ ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేయగా, గురువారం విధుల్లో చేరారు.టివి. దామోదర స్వామి గతంలో ఏటూర్‌నాగారం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా పాలన కొనసాగించిన అనుభవం ఉంది. ఈ ఈ సందర్భంగా దామోదర స్వామి మాట్లాడుతూ గ్రామ అబివృద్ధికి మరియు ప్రధాన సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పలువురు దామోదరస్వామికి అభినందనలు తెలిపారు.

## గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన షురూ

*ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల సర్పంచ్‌ల పధవీ కాలం జనవరి 31వ తేదీతో ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను గ్రామ పంచాయతీలకు నియమించారు. అందులో భాగంగా ఏటూర్‌నాగారం మండలంలోని ఏటూర్‌నాగారం గ్రామ పంచాయతీకి టివి. దామోదర స్వామి (ఎవొ. ఐటిడిఎ ) ను గెజిటెడ్, అల్లం వారి ఘన్‌పూర్ బండారు అశోక్ విద్యుత్ శాఖ ఎఇ, చల్పాక మిషన్‌భగీరథ గ్రిడ్ ఎఇ మచ్చా రామ్ చరణ్, చిన్నబోయినపల్లి తహసీల్దార్ రెవెన్యూ ఖాజా మొహినుద్దీన్ , కొండాయి అగ్రి కల్చర్ ఏవో రావుల వేణుగోపాల్, కోయ గూడ యల్లాపూర్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ వాసం సాంబశివరావు, ముళ్లకట్ట స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్ ఆవుదారి అనీల్ కుమార్, రామన్నగూడెం ఇరిగేషన్ శాఖ ఎఇ రాజమొగిలి, రొయ్యూరు ఆర్‌డబ్ల్యూసి ఏఇ మోహన్, శంకరాజిపల్లి పంచాయతీరాజ్ ఎంపివో బుస్సా కుమార్,చాపల్లి పంచాయతీ రాజ్ ఎఇ భిక్షపతి, శివాపూర్ రెవెన్యూ నాయబ్ తహసీల్దార్ రాజేశ్వరరావులను నియమిస్తూ కలెక్టర్ ములుగు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి ఉత్తర్వుల ప్రకారం ఆయా గ్రామాలలో అధికారులు గురువారం విధుల్లో చేరడం జరిగింది.

## ఆదాయ పన్ను వర్గాలకు లభించని ఊరట

*నల్లబెల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*
కేంద్ర ప్రభుత్వం 2024 మధ్యంతర బడ్జెట్లో ఆదాయ పన్ను వర్గాలకు ఊరట లభించలేదని టీఎస్ యుటీఎఫ్ మండల అధ్యక్షుడు నాంపల్లి రాజయ్య ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మ సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెల్లో వేతన జీవుకు ఎలాంటి ఊరట లభించకపోగా కార్పోరేట్ కంపెనీల టాక్సి మాత్రం 30శాతం నుండి 22 శాతానికి కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తుంది అనడానికి ఈ బడ్జెట్ నిదర్శమం అన్నారు. మధ్యంతర బడ్జెట్లో గతంలో ఉన్న ఆదాయ పన్ను స్లాబులను కొనసా గిస్తున్నట్లుగా కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించడం బాధాకరమన్నారు.దీంతో వేతన జీవులకు నిరాశ కలిగిందని మరల ప్రవేశపెట్టే బడ్జెట్‌లోనైనా పన్ను చెల్లింపుదారులకు ఊరట కలిగించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## నేరాలు-దారుణాలు

## హత్య కేసులో నిందితుడి అరెస్ట్

*నడికూడ,ఫిబ్రవరి1,ప్రభాతవార్త:*



హన్మకొండ జిల్లా నడికూడ మండలం కౌకొండ గ్రామంలో ఇటీవల జరిగిన యువకుడి హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.గురువారం పరకాల ఏసిపి కార్యాలయంలో ఏసిపి కిషోర్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించి నిందితుడి వివరాలను వెల్లడించారు. ఏసిపి కిషోర్‌కుమార్ తెలుపుతున్న వివరాల ప్రకారం నేరస్తుడయిన మేకల సిద్దు తండ్రి కుమారస్వామి భూ తగాదా విషయంలో వరుసకు బాబాయి అయిన మేకల యుగేందర్ తండ్రి సారయ్య అను వ్యక్తిని గత నెల జనవరి 31 వ తేదీ తెల్లవారు జామున కౌకొండ గ్రామ సెంటర్‌లో గొడ్డలితో నరికి చంపి తన వద్ద ఉన్న టూవీలర్‌పై పారిపోయి గొడ్డలిని,రక్తం మరకలు ఉన్న డ్రెస్‌ను వెల్లంపల్లి కెనాల్ ఏరియా పొదల్లో దాచి పారిపోయాడు.గురువారం పరకాల రూరల్ ఎస్సై మల్లేష్,దామెర ఎస్సై కొంక అశోక్ కంటాత్మకూర్ సెంటర్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా నేరస్తుడు తమ నేరానికి ఉపయోగించిన ఏపి36ఏటి1532 నంబర్ గల హోండా డ్రీమ్ యుగ బండిని నడుపుతూ హన్మకొండ వైపు వెళ్తుండగా పట్టుబడినాడు.పంచుల సమక్షంలో నేరస్థుడిని పట్టుకొని బండిని,మరకలు ఉన్న దుస్తులను,గొడ్డలిని సీజ్ చేసినట్టు తెలిపారు.నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఏసిపి కిషోర్‌కుమార్ తెలిపారు.

## రైతు రక్షణ సమితి మండల అద్యక్షుడిగా రాజు నియమకం

*నడికూడ,ఫిబ్రవరి1,ప్రభాతవార్త:*



రైతు రక్షణ సమితి నడికూడ మండల అద్యక్షుడిగా నడికూడ గ్రామానికి చెందిన వాంకె రాజు,మండల ప్రధానకార్యదర్శిగా పులిగిల్ల గ్రామానికి చెందిన టేకురాల రాజులు నియామకమయ్యారు.రాష్ట్ర అద్యక్షుడు పాకాల శ్రీధర్‌రావు,ఉమ్మడి జిల్లా అద్యక్షుడు వరికెల కిషన్‌రావు ఆదేశాల మేరకు జిల్లా అద్యక్షుడు భాస్కర్ నడికూడ మండల కేంద్రంలో నియామక పత్రాన్ని అందజేశారు.రైతు సమస్యల పరిష్కారానికి ఎప్పటికపుడు సంబందిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు.ఈ నియామకానికి సహక రించిన రాష్ట్ర ,జిల్లా అద్యక్షులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరె సంఘం నడికూడ మండల అద్యక్షులు లోకటి నగేష్,రైతు నాయకులు చౌల రామారవ్,అట్టెం బాబు పాల్గొన్నారు.

## పులిగిల్ల సర్పంచ్‌ని సన్మానించిన ఎంపిడిఓ

*నడికూడ,ఫిబ్రవరి1,ప్రభాతవార్త:*



సర్పంచ్‌ల పదివీ కాలం ముగిసిన సందర్బంగా నడికూడ మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో పులిగిల్ల సర్పంచ్ పాలకుర్తి సదానందంను ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్ సన్మా నించారు.ఈ కార్య క్రమంలో ఎంపిఓ అఫ్జల్,పులిగిల్ల గ్రామ కార్యదర్శి నర్సింగం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధిలో జ్ఞాపకాలు మరువులేనివి

**-సర్పంచ్ తోట రాధమ్మ, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్**

**-ఘనంగా కాటారం పంచాయతీ పాలకవర్గం ఆత్మీయ వీడ్కోలు**

కాటారం, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)

కాటారం గ్రామ పంచాయతీ అభివృద్ధిలో జ్ఞాపకాలు మరువలేనివని కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు అన్నారు. గురువారం కాటారం మండలకేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన పంచాయతీ పాలకవర్గం ఆత్మీ



వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి పంతకాని సమ్మయ్య, యంపిడిఒ మాలోత్ శంకర్ నాయక్, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ అభివృద్ధిలో తమవంతు పాత్రను జ్ఞాపకాలను గుర్తుచేసుకొని భావద్వోగానికి లోనయ్యారు. సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. అనంతరం ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఎంపిపి, ఎంపిటీసీ, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, యంపిడిఒ మాలోత్ శంకర్ నాయక్, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, సర్పంచ్ తోట రాధమ్మ, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి షకీర్ ఖాన్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటా

**-సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత-మోహన్ రెడ్డి**

కాళేశ్వరం, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)



కాళేశ్వరం మేజర్ గ్రామ పంచాయతీలో గురువారం గ్రామ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో సర్పంచ్ వసంత-మోహన్ రెడ్డిలకు సన్మాన సభ కార్యక్రమంను నిర్వహించారు. సిబ్బందితో పాటు పలువురు శాలువాతో సన్మానించి వారు చేసిన సేవలను కొనియాడారు. సర్పంచ్ మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు సేవచేసే భాగ్యం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని, గడిచిన ఐదు సంవత్సరాలలో బాధ్యతలు సక్రమంగా నిర్వహించడానికి సహకరించిన అధికారులకు, మీడియా ప్రతినిధులకు, గ్రామస్తులకు కృతజ్ఞతతో రుణపడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్త కామిడి రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గండేసిరి సత్యనారాయణ, వార్డు సభ్యులు లేతకరి రవి, గోరె శ్రీకాంత్, బందెల సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సుంకరి సతీష్, బండి శ్రీనివాస్, కారోబర్ సాయి, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామానికి సేవ చేయడం అదృష్టం

**-సర్పంచ్ గండ్ర ఆగంరావు**

గణపురం, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)

గ్రామానికి సేవ చేయడం అదృష్టమని పుట్టిన ఊరికి సర్పంచ్‌గా సేవ చేయడం తన అదృష్టమని సర్పంచ్ ఆగంరావు అన్నారు. గురువారం బుద్దారం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన వేడుకలు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు సంవత్సరాలు సర్పంచ్‌గా తనపాలన కొనసాగడానికి సహకరించిన వార్డు సభ్యులకు, ప్రజలకు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బుద్దారం గ్రామాభివృద్ధిలో దూసుకుపోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తన హయంలో పల్లె ప్రకృతి వనాలు డంపింగ్ యార్డ్ ఎడ్యుకేషన్ షెడ్డు స్మశాన వాటిక తదితర అభివృద్ధి పనులను చేసినట్లు ఆయన వివరించారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని, అందరు అందరం కలిసికట్టుగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, ఉపసర్పంచ్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, వార్డు సభ్యులు సుజాత-సురేష్, కిరణ్, మాల భద్రయ్య, కొప్పూరి భద్రయ్య, తుద్రి చంద్రమ్మ, బొచ్చు స్వప్న, శంకర్, విజయ, కొండల్, కొంతం రామా, గణపతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి

మహాముత్తారం, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)



కేంద్ర బిజెపి కార్పోరేట్ మతత్వ విధానాలను ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఇంటింటికి వెళ్లి లక్షలాది కుటుంబాలు శ్రామికుల్లో ప్రచారం చేయాలని 2024ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ భారత్‌బంద్ నిర్వహించాలని జాయింట్ ప్లాట్‌ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఉద్యోగ సంఘాలు అఖిల భారత దేశంలో సంయుక్త కిసోర్ మోర్చా అఖిల భారత స్థాయిలో నిర్ణయించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే కార్మికుల సమ్మె గ్రామీణ బంద్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విజయవంతం చేయాలని ప్రజాసంఘాలు సిఐటియు తెలంగాణ రైతుసంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, జిఎంపిఎస్ ఐద్వా ఇచ్చిన పిలుపులో భాగంగా మహాముత్తారం మండలకేంద్రంలోని గ్రామీణ భారత్‌బంద్‌కు సంబంధించిన కరపత్రాలను వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లయ్య, గడ్డం రాజయ్య, ముక్కెర చంద్రయ్య, వేముల రఘు, బైరవేణి లక్ష్మయ్య, గందే లక్ష్మయ్య, దూలం చంద్రయ్య, వేములవాడ సత్యం, గడ్డం వెంకట్రాజం, ముక్కెర లచ్చయ్య, బుర్ర రవి తదితరులు పాల్గొన్నారు.

## మినీ మేడారం జాతర పనులను వేగవంతం చేయాలి

**-మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మీ**

చిట్యాల, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)

మండలంలోని వెంచరామి పూరేడు గుట్ట సమ్మక్క-సారాలమ్మ మినీ మేడారం జాతర పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జడ్పీ సీఈఓ, మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మీ అధికారులను ఆదేశించారు. ఈమేరకు గురువారం జాతర స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. ఈనెల 21నుండి 24వరకు జరిగే సమ్మక్క-సారాలమ్మ జాతరలో భక్తుల సౌకర్యార్థం కల్పించాల్సిన సౌకర్యాలను ఆమె నేరుగా సందర్శించి పరిశీలించారు. తాగునీటి సౌకర్యం, విద్యుత్తు సౌకర్యాల ఏర్పాటు, పార్కింగ్ స్థలాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆమెవెంట ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, పంచాయతీ రాజ్ ఏఈ తిరుపతి, పంచాయతీ కార్యదర్శి ఇలియాస్, మాజీ సర్పంచ్ కచ్చు మల్లేష్ తదితరులు ఉన్నారు.



# కాటారం వార్త

## అన్నారం సర్పంచ్ వేమునూరి రమాదేవికి ఘన సన్మానం

కాళేశ్వరం, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)



మహదేవపూర్ మండలంలోని అన్నారంలో ఎంపిటీసీ, డిసిసి ఉపాధ్యక్షుడు మంచినీళ్ల దుర్గయ్య నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ వేమునూరి రమాదేవి-చంద్రశేఖర్‌ను, ఉపసర్పంచ్ దునే సమ్మయ్య, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ..గ్రామంలో చిన్నచిన్న సమస్యలు వచ్చిన వెంటనే స్పందించారని, వారు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మంజూర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లేతకారి రాజబాపు, ప్రజలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో భూపాలపల్లి సిఐ దంపతుల పూజలు

గణపురం, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)



మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో గురువారం భూపాలపల్లి సిఐగా నూతనంగా నియమితులైన దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్-లక్ష్మీ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారికి ఆలయ అర్చకులు నరేష్ వారిని సాదరంగా ఆహ్వానించి అర్చన అభిషేకం నిర్వహించిన అనంతరం సీఐ దంపతులను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సహాయం

మహాముత్తారం, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)

రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన జంగిడి సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25కిలోల బియ్యం, ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బోర్లగూడెం మాజీ సర్పంచ్ సుధాటి సుగుణాకర్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో బీసీసెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చకినాల రవి, జాగరి రాజబాబు, అర్జాలు, సదవలి, యూత్ కాంగ్రెస్ నాయకులు, అంతటి సంపత్, గుండాల మహేందర్, భీముని అశోక్, బోర్లగూడెం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రామిక మహిళలు హక్కుల సాధనకు ఉద్యమించాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: శ్రామియ మహిళ హక్కులపై కేంద్ర బిజెపి ప్రభుత్వం దాడి చేస్తుందని, కనీస వేతనాలు నిరుద్యోగం, అధిక ధరల వంటి సమస్యలతో దేశంలో ప్రజాదోపిడికి గురి చేస్తుందని ఈ వినాశకర విధానాలకు ప్రతిఘటనగా 24 ఫిబ్రవరి 16వ దేశవ్యాప్త సమ్మె- గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని సిఐటియు జాతీయ కార్యదర్శి ఏఆర్‌సింధు అన్నారు. బాలకొండ బాలవికాస్‌లో జరిగిన జాతీయ సమావేశంలో పిలుపునిచ్చారు. 2024 మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విస్తృతంగా పని ప్రదేశాలన్నిటిలోనూ జరపాలని కోరారు. ముఖ్యంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం




శ్రామిక మహిళ జీవితాలను ప్రభావితం చేస్తున్న సమస్యలను పక్కదారి పట్టించేందుకు హిందూ మతతత్వవాదాన్ని, భావోద్వేగాలను, వైషమ్యాలను పక్కదారి పట్టించేందుకు హిందూ మతతత్వ వాదాన్ని, భావోద్వేగాలను వైషమ్యాను రెచ్చగొడుతున్నదని, మనువాదంలో మహిళల హక్కులను భంగం కలిగిస్తున్నదని ఈ పరిస్థితుల్లో గరిష్ట ఐక్యతతో భవిష్య పోరాటాలకు సిద్ధం కావాలని శ్రామిక మహిళలకు పిలుపు నిచ్చారు. నర్సికొట్టె అమ్మ అధ్యక్షతన జరిగిన సమవేశంలో సిఐటియు జాతీయ అధ్యక్షురాలు కే.హేమలత, సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ తపన్‌సేన్, తాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల భాస్కర్, రాష్ట్ర కార్యదర్శులు జె.వెంకటేష్, రాగుల రమేష్, తెలంగాణ రాష్ట్ర శ్రామిక మహిళా నాయకులు ఎస్.వి.రమ, పి.జయలక్ష్మి, హనుమకొండ సిఐటియు జిల్లా ఆఫీసర్ బేరర్స్ టి.ఉప్పలయ్య, గాదె ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పదవతరగతి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

పర్వతగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



స్థానిక కొంకపాక ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలపై, పరీక్షలలో మంచి గ్రేడ్ సాధించడానికై మరియు నిర్భయంగా పరీక్షలు వ్రాయడం ఎలా అనే మొదలగు అంశాలపై కాంప్లెక్స్ స్థాయిలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి చదువుల సత్యనారాయణ, మండల నోడల్ అధికారి లింగారెడ్డి మరియు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భిక్షపతిలు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలపై సూచనలు మరియు అవగాహన కల్పించారు. రిసోర్స్ పర్సన్‌గా భాస్కర్, కృష్ణమూర్తి, శాంతికిరణ్, ఆనంద్‌మోహన్, మజర్, రమేష్ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ఆర్‌టిసి అద్దె బస్సు డ్రైవర్ల సమ్మె

ప్రభాతవార్త- బాలసముద్రం:



హనుమకొండ టిఎస్ఆర్టీసీలో పనిచేస్తున్న అద్దె బస్సు డ్రైవర్లు 200 మంది మెరుపు సమ్మె ప్రకటించారు. గత నెల రోజులుగా అద్దె బస్సు ఓనర్లతో తమ గోడు చెప్పుకున్న ఎటువంటి ఫలితం లేదని తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మె చేయవలిసి వస్తుందని తెలియజేశారు. వరంగల్ హెడ్ క్వార్టర్ ఉన్నటువంటి హనుమకొండ డిపో వరంగల్ వన్ డిపో, వరంగల్ టూ డిపోలకు చెందిన అద్దె బస్సు డ్రైవర్లు ఈ సమ్మెలో పాల్గొన్నారు. వారి ప్రధాన డిమాండ్ ఏమనగా ఇప్పటి వరకు వారిని ఆర్డినరి బస్సులలో 16వేల జీతం ఇస్తున్నారని తెలియజేశారు. అయితే పెరుగుతున్న ధరల దృష్ట్యా జాతులు సరిపోవట్లేదని గత కొంతకాలంగా యూనియన్ నాయకులు అద్దె బస్సు ఓనర్లతో చర్చలు జరిపిన ఫలితం లేకపోవడంతో ఈ సమ్మె చేయవలసి వస్తుందని అన్నారు. ఈ రోజు సమ్మెలో ఒక షిఫ్ట్ వాళ్లం సుమారు 300 మంది డ్రైవర్లు ఈసమ్మెలో పాల్గొన్నారు. మరింత ఉదృతం కాకముందే సమస్యలు పరిష్కరించాలని లేనిచో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అన్ని డిపోలలో బస్సులు ఎక్కడికక్కడ నిలిపివేసి సమస్య సాధన కోసం పోరాటం చేస్తానని వారు తెలిపారు.

## గణతంత్ర వేడుకల్లో హన్మకొండ వాసి

ప్రభాతవార్త- బాలసముద్రం:



ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో హన్మకొండ పట్టణం కొత్తూరు పోచమ్మగుడికి చెందిన పాశికంటి సతీష్‌కుమార్ కూతురు శ్రేష్ట పాల్గొన్నారు. హన్మకొండ ఎర్రగట్టులోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్‌ఈ డిపార్ట్మెంట్‌లో చదువుతున్న శ్రేష్ట పరేడ్‌కు ఎంపికయిన వారిలో పిన్న వయస్కురాలు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాలలో శ్రేష్ఠకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఢిల్లీలోని ఎర్రకోటలో భారతరాష్ట్రపతి ద్రౌపతిముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ సమక్షంలో జరిగిన గణతంత్ర దినోత్సవం పరేడ్ శ్రేష్ట పాల్గొనడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ సతీష్‌చంద్ర, హెచ్ఓడి నరసింహారావు తెలిపారు.

## కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డికి సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :

కేయూ క్యాంపస్ నందు తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం (టీజీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగుశాఖ అధ్యక్షులు డా.చిర్రరాజుగౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా రిజిస్ట్రార్‌గా నియమింపబడ్డా ఆచార్య పి.మల్లారెడ్డి కి శాలువ పుష్పగుచ్ఛంతో కేయూ అధ్యాపకులు సన్మానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ కర్రె సదాశివ్, డా.తండా నాగయ్య, డా.ఆగపాటి రాజ్‌కుమార్, డా.బాలకృష్ణ, డా.భిక్షపతి, జితేంద్ర, మదన్‌బోస్ తదితరులు పాల్గొన్నారు.

– ఆచార్య మల్లారెడ్డికి అభినందనలు..: కేయూ రిజిస్ట్రార్‌గా నియమితులైన ప్రొ.మల్లారెడ్డిని గురువారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం నుంచి అభినందనలు తెలియ చేశారు. కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డా.శ్రీధర్‌కుమార్ లోథ్, ఆర్‌డి.ప్రసాద్, జాయింట్ సెక్రటరీ జరుపుల చందులాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె.మధుకర్‌రావు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ కార్పోరేట్ వర్గాలకు ఊరట

**- ఆచార్య బి.సురేష్‌లాల్**

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :

2024-25సంవత్సరానికి గాను ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను లోకసభలో ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ వరుసగా ఆరవసారి ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో కార్పోరేట్ పన్నును 30శాతం నుంచి 22శాతానికి తగ్గించడం వల్ల కార్పోరేట్ వర్గలకు మేలు చేకూర్చిందని యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ అర్థశాస్త్ర విభాగపు అధిపతి ఆచార్య బి.సురేష్‌లాల్ అభిప్రాయం వ్యక్తంచేశారు. లక్పతి దీదీ పథకం కింద గత ఆర్థికసంవత్సరంలో రెండుకోట్లు వెచ్చించిన బడ్జెట్ ఈ ఆర్థికసంవత్సరంలో మూడుకోట్లు పెంచడంవల్ల మహిళలకు స్వయం సమృద్ధితో పాటు మరింత ఆర్థికసహకారం అందడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈబడ్జెట్‌లో నాలుగు ప్రధాన అంశాలకు ప్రధాన నయత ఇవ్వడం జరిగిందని అందులో మొదటిది రైతులకు, రెండవది మహిళలకు, మూడవది యువతకు, నాల్గవది సామాన్య ప్రజలకు ప్రాధాన్యత ఇచ్చేటట్టు బడ్జెట్ రూపకల్పన చేశారని సురేష్‌లాల్ తెలిపారు.

-భూమిపై ప్రజలు ఆకాశంపైబడ్జెట్..:
కామర్స్ అధ్యాపకుడు బైరి నిరంజన్ శ్రీనివాస్

నిర్మల సీతారామన్ పార్లమెంట్ హాలులో ఆర్థిక శ్వేతపత్రం సమర్పిస్తున్న సమయంలో ప్రతీ వ్యాక్యానికి ప్రధానితో సహా ఎన్‌డీఏ సభ్యులంతా బల్లలు చరిచినపుడు దేశ ప్రజలు ఈ బడ్జెట్‌పేద మధ్య తరగతి అనుకున్నారు. తీరా చూస్తే ఈబడ్జెట్ ఆకాశంలో విహరించిందని, ఆకాశంలో ప్రయాణించే వారికి సవులతుల గురించి వల్లవేసింది కానీ భూమిపై తిరిగే ప్రజల గురించి పట్టు మని పదినిముషాలు మాట్లాడలేదన్నారు. మొత్తానికి బడ్జెట్ సగటు జీవికి ఉపయోగపడే గ్రామీణ ఉపాధిహామీ పథకానికి మొదటిసారి మోడీ ప్రభుత్వం 86వేల కోట్ల రూపాయలు పైగా కేటాయించడం మంచి పరిణామం అన్నారు. ఇది ఉపాధిహామీకి బలం ఇచ్చే అంశం కానీ ఉపాధి కల్పనకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వ్యూహం రూపొందించకపోవడం బాధాకరం అన్నారు.

- గత బడ్జెట్‌కు కొనసాగింపు..:
అర్థశాస్త్ర అధ్యాపకులు డా.తిరునహరి శేషు

లోకసభ ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ గత బడ్జెట్‌కు కొనసాగింపుగానే ఉందని, 47లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతులు, మహిళలు, యువత పేదలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తుందన్నారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రాధాన్యతలను బడ్జెట్ ప్రసంగంలో చెప్పినట్టుగా ఉంది కానీ కొత్తనిర్ణయలు పెద్దగా లేవనే చెప్పాలని, ఈ బడ్జెట్‌లో ఉపాధిహామీ పథకానికి 86వేల కోట్లు పేదలకు రెండుకోట్ల గృహాలు కట్టించాలని నిర్ణయం ఆహ్వానించదగినవి అన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన కింద రైతులకు ఇచ్చేపెట్టుబడి సహాయం పెంచుతారని ఆశించినా బడ్జెట్‌లో అవిధమైన ప్రకటన లేకపోవడం నిరాశ కలిగించిందని అర్థశాస్త్ర అధ్యాపకులు తెలిపారు.

## ఇంటర్ యూనివర్శిటీకి బెస్ట్ ఫిజిక్ టీం ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :



ఈనెల 3, 4తేదీల్లో కేరళలోని క్యాలికాట్‌లోని క్యాలికాట్ యూనివర్శిటీలో జరుగు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ బెస్ట్ ఫిజిక్(పురుషుల) టీంను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ క్రీడా కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో హన్మకొండ వాగ్దేవి డిగ్రీ కాలేజీ నుంచి నిహాల్‌సింగ్, మంచిర్యాల ఎంఎంఎస్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీనుంచి కె.నితీష్ ఉన్నట్లు వీరికి మేనేజర్‌గా హన్మకొండ వాగ్దేవి డిగ్రీ కాలేజీ పీడీ పి.కిషన్ వ్యవహరిస్తారని తెలిపారు.

## మండలంలో తిష్టవేసిన మండల అధికారులకు బదిలీలు ఉండవా: ఆర్ఎస్పి

పర్వతగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల ఉన్నతాధికారులను బదిలీ చేపట్టిన నూతన పాలన విధానములో మార్పులు చేర్పులు చేపట్టడం కోసం జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం పట్ల రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. పర్వతగిరి మండల స్థాయి కొంత మంది అధికారులు పదవీ బాధ్యతలు చేపట్టిన ఐదు సంవత్సరాల పూర్తి కావస్తున్నప్పటికి కొంత మంది మండల స్థాయి అధికారులు తిష్ట వేసి ప్రజాభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇష్టానుసారముగా పనిచేస్తున్న అధికారులను సంబంధిత జిల్లా అధికారులు వెంటనే గుర్తించి తక్షణమే బదిలీ చేసి బదిలీ చేసిన స్థానంలో మండలానికి కొత్త అధికారులను నియమించాలని అభిప్రాయపడుతుంన్నామన్నారు. కొంతమంది అధికారులు బిఆర్ఎస్ నాయకుల కనుసైగలలో జరిగిన అభివృద్ధి పనులలో నాణ్యతమైన పనులు చేయించవలసిన అధికారులు నాణ్యత లేకుండా నాసిరకం పనులు చేయించి పనులు పూర్తిగా చేయకుండానే పూర్తిస్థాయిలో పనులు చేసినట్టు రికార్డులు సృష్టించి బిల్లులు డ్రా చేయడం జరిగింది. శాసనసభ ఎన్నికల ముందు సోషల్ ఆడిట్‌కు సహకరించకుండా నిర్లక్ష్యం చేయడంతో విధి లేని పరిస్థితుల్లో సోషల్ ఆడిట్ అధికారులు నామమాత్రంగా సోషల్ ఆడిట్ చేసి చేతులు దులుపుకున్నారన్నారు. టిడిపి మండల నాయకులు కట్ట వీరభద్రయ్య, దుబ్బర సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కండక్టర్లపై భౌతిక దాడికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:

హయత్‌నగర్ డిపో బస్సు కండక్టర్‌పై మద్యం మత్తులో ఉన్న మహిళా ప్రయాణికురాలు అసభ్యకర పదజాలంతో దూషిస్తూ కండక్టర్‌పై భౌతికదాడి పాల్పడ్డ ఘటనను ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈ.వెంకన్న అన్నారు. ఈ మధ్యకాలంలో ఇలాంటి ఘటనలు ఆర్టీసి కండక్టర్ డ్రైవర్ల మీద తరుచూ జరుగుతున్నవి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసి యాజమాన్యం తక్షణమే స్పందించి అకారణంగా కండక్టర్, డ్రైవర్లపై దాడులకు పాల్పడుతున్న దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించే సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## రాయినిగూడెం గ్రామాభివృద్ధి మా లక్ష్యం

గరిడేపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

రాయినిగూడెం గ్రామాభివృద్ధి మా లక్ష్య మని రాయినిగూడెం మాజీ సర్పంచ్ దోసపాటి స్వరూప భిక్షం అన్నారు. గురువారం రాయినిగూడెం గ్రామపంచాయితీ కార్యాలయంలో ప్రస్తుత పదవీ కాలం పూర్తయినందున గ్రామసర ్పంచ్, వార్డ్ మెంబర్లకు గ్రామపంచాయితీ సిబ ్బంది, స్పెషల్ ఆధ ్వర్యంలో వీడ్కోలు సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా తుదిశ్వాస వరకు రాయినిగూడెం గ్రామాభివృద్ధికి పనిచేస్తామని తెలిపారు. ఐదు సంవత్స రాలు సహకరించిన వార్డు మెంబర్లు, గ్రామపంచాయితీ సిబ్బందికి, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాచమల్ల రామస్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శి సుధీర్, వార్డు మెంబర్లు, కోఆప్షన్ మెంబర్లు, ఎంపిటిసి సందీప్, గుండు వీరప్రసాద్, సైదమ్మ, వీరబాబు, పరమేష్, మంగమ్మ, వీరయ్య, నాగమణి, హైమావతి, శివభిక్షం, సుజాత, గురవయ్య, సుమతిపాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

పెన్‌పహాడ్,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు చలిగంటి పుల్లయ్య తండ్రి సలిగంటి రామయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా, గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు దొంగరి గోపి గురువారం కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 22న అయోధ్యలోని శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని శివాలయంలో తన తాత గోపయ్య,తండ్రి రమణయ్య జ్ఞాపకార్థం గ్రామంలో ఎవరి ఇంట్లో ఆడపిల్ల వివాహం జరిగినా, ఎవరి ఇంట్లో విషాదం నెలకొన్నా ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తానని ఇచ్చిన మాట ప్రకారం ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నానని తెలిపారు. అందులోభాగంగానే మృతుడు రామయ్య కుటుంబానికి గ్రామానికి చెందిన నాయకుడు యేసురాజు దుర్గయ్య చేతులమీదుగా అదే సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కుటుంబాన్ని పరామర్శించినవారిలో నాయకులు నల్లపు మీనారావు, రణపంగ సైదులు, తదితరులు ఉన్నారు.

## సీనియర్ పాత్రికేయునికి పితృవియోగం

పెన్‌పహాడ్,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన పెన్‌పహాడ్ మండల సీనియర్ పాత్రికేయులు (వార్త పత్రిక విలేఖరి) చలిగంటి పుల్లయ్య తండ్రి చలిగంటి రామయ్య అనారోగ్యంతో బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు.మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఒగ్గు సోమన్న, గౌరవాధ్యక్షులు ధనియాకుల వెంకటేశ్వర్లు ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి గురువారం ఉదయం రామయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పుల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్ష,గౌరవాధ్యక్షులు మాట్లాడుతూ కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరం అన్నారు. నివాళులర్పించినవారిలో మండల నకిరేకల్ ఏపిఎం రణపంగ రమణయ్య, పాత్రికేయులుచట్టు వెంకటేశ్వర్లు, నలగంతుల సైదులు, తుమ్మకొమ్ము సంజయ్, మచ్చ మహేష్, మీసాల నాగయనయ, నన్నేపంగ నవీన్, బొల్లికొండ వీరాస్వామి, జయరామకృష్ణ, సయ్యద్

## దశదిన కర్మకు హాజరైన ప్రజా ప్రతినిధులు

నూతనకల్,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని సోమ్లా తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జాటోతు అప్పానాయక్ తల్లి , చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బిక్కి పద్మల దశదిన కర్మ కార్యక్రమానికి గురువారం ప్రభుత్వ విప్ ,తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు రామచంద్రనాయక్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి, ఎంపిటిసిలు వన్నాల రమా మల్లారెడ్డి, సజ్జన్ నాయక్,,నాయకులు కల్లెం కృష్ణారెడ్డి, కట్ల మల్లారెడ్డి, జటంగి గణేష్ యాదవ్, సామ ఉపేందర్‌రెడ్డి, కొరివి గంగయ్య, రవీందర్ నాయక్, గుగులోతు కృష్ణ, బంటు బద్రి నెహ్రూనాయక్, దేవరకొండ సాయి, తదితరులు ఉన్నారు.

## పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నూతనకల్,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామ శివారులో చోటు చేసుకుంది.పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గుడితండా గ్రామానికి చెందిన పాతులోతు శ్రీను(45) గత రెండు సంవత్స రాలుగా కడుపునొప్పితో బాధపడుతూ బుధవారం రాసరతి చిల్పకుంట్ల గ్రామ శివారులోని తాను కౌలు చేసే వ్యవసాయ భూమివద్ద పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని స్థానిక ఎస్ఐ సిహెచ్ నరేష్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ,ఒక కుమారుడు ఉన్నారు. పాతులోతు మైలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్ననట్లు ఎస్ఐ తెలిపారు.

## సర్పంచులకు సన్మానం

నూతనకల్,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎర్రపహాడ్,పెదనెమిల గ్రామాలకు చెందిన సర్పంచులను వార్డు సభ్యులను గురువారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో గ్రామ ప్రజలు, పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు గుర్రం సత్యనారాయణ, మరాటి రామాస్వామిలు మాట్లాడుతూ ప్రజా సేవ చేసే భాగ్యం మాకు ఈ 5 సంవత్స రాలు కలిగినందుకు అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పదవీకాలం ముగియడంతో మాకు ఈ ఘన సన్మానం ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు ఐరుగు లక్ష్మమ్మ వీరస్వామి, ఐతరాజు మధు, వార్డు సభ్యులు నారగాని యాకస్వామి, శీలం నారాయణ, సోమయ్య, మణెమ్మ, సుధాకర్, సురకంటి లావణ్య,సోమిరెడ్డి మల్లారెడ్డి,స్వప్న, యూన్సీ , పురం శ్రావణ్, గుర్రం వెంకన్న, కోట రామతార,చిప్పలపల్లి రాంబాబు, అనిల్,జనార్ధన్, శంకర్,గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులందరు వెల్ఫేర్ బోర్డు కార్డు పొందాలి

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని భవన నిర్మాణ కార్మికులందరు వెల్ఫేర్ బోర్డు కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని భవన నిర్మాణకార్మిక సంఘం అధ్యక్షుడు ఎస్‌కె.సైదా అన్నారు. హుజూర్‌నగర్ భవన నిర్మాణ కార్మికసంఘం సమావేశం నిర్వహించారు.

## రైతు పండించిన పంటలకు మద్దతు ధర చట్టాన్ని చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



దేశంలో రైతు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు లోక్‌సభ ఎన్నికలలోను బి జెపి ప్రభుత్వం స్వామి నాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దొంగచాటుగా కోర్టులో కేసు వేయించిస్వామినాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేయడంలేదన్నారు. రైతుల అభ్యున్నతికి తోడ్పడమంటే స్వామినాథన్ కమీషన్ చెప్పిన పంటకు రైతులు పెట్టిన పెట్టుబడి 50శాతం కలిపి మద్దతు ధరలను ప్రకటించినపుడే సాధ్యమన్నారు. దేశంలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయని, బడ్జెట్ సమావేశాలలో కనీస మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని ప్రజల ఆదాయం 50శాతం పెరిగిందని ఆర్థిక మంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ఒక్కపూట తిండి దొరకని వారు దారిద్ర్యరేఖకు దిగువగా 80కోట్ల మంది ఉన్నారని అనేక సర్వేలు చెపుతుంటే బిజెపి ప్రభుత్వానికి వాస్తవాలు కనిపించడం లేదా అన్నారు. రాబోయే ఎన్నికలలో రైతు, కార్మిక వర్గాలు బిజెపికి వ్యతిరేకంగా ఓటువేసి లౌకికవాద శక్తులను గెలిపించాలన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి



మఠంపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై అవగాహన పెంచుకొని ఉన్నతస్థానానికి ఎదగాలని మండల విద్యాధికారి పానుగోతు శత్రునాయక్ అన్నారు. గురువారం మండలంలో ని వివిధ పాఠశాలల విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర సోషల్ టీచర్ ్స ఫోరం ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్రం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈపరీక్షను ఆయన ప్రారం భించి మాట్లాడుతూ పరీక్ష నిర్వహణ, ఫలితాల ప్రకటన అనంతరం టాలెంట్ టెస్ట్ కన్వీనర్ పిల్లుట్ల వీరస్వామి మాట్లాడుతూ మండలస్థాయిలో ఎంపికైన డి.నరహ రి, ఎ.కార్తీక్, జడ్‌పిహెచ్‌ఎస్ అల్లీపురం టి.యామిని, మోడల్ స్కూల్ మఠంపల్లి ఎస్‌కె.జహీర్, జడ్‌పిహెచ్‌ఎస్ రఘునాథపాలెం విద్యార్థులకు సూర్యాపేటలో ఫిబ్ర వరి 3న జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు బి.సతీష్, సైదయగౌడ్, మల్లే ష్, రమేష్, రాజు సూ ర్యనారాయణ, నరేష్

## సర్పంచ్‌కు ఘన సన్మానం

తిరుమలగిరి,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:

సర్పంచుల పదవీకాలం గురువారం ముగియడంతో మండలంలోని కంపసాగర్ సర్పంచ్ దాసరి అడవయ్యను వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య ఆధ్వర్యంలో పూలమాలలు,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అడవయ్య మాట్లాడుతూ తన పదవీకాలంలో గ్రామాన్ని శక్తిమేర ఎంతో అభివృద్ధి చేశానని, అందుకు సహకరించిన పాలక మండలి,గ్రామ ప్రజలు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామాభివృద్ధిలో తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆవుల మమత, గ్రామస్తులు సైదులు, జానయ్య.సిబ్బంది పెంటయ్య,వెంకన్న, బుజ్జయ్య,తదితరులు ఉన్నారు.



# ఎంపి లేదంటే ఎమ్మెల్సీగా బరిలో నిలుస్తా: తీన్మార్ మల్లన్న

మిర్యాలగూడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త




కాంగ్రెస్ పార్టీ అదేశిస్తే భువనగిరి పార్లమెంట్ స్థానానికి ఎంపిగా లేదంటే నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలుస్తానని కాంగ్రెస్ నేత తీన్మార్ మల్లన్న అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మల్లన్న మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ దేశ ప్రజలను నమ్ముకుంటే, ప్రధాని మోదీ ఐటి, సిబిఐ, ఈడిలను నమ్ముకొని ఎన్నికలకు సిద్ధపడుతున్నట్లు పేర్కొన్నారు. దర్యాప్తు సంస్థలతో ఇండియా కూటమిలో అలజడి సృష్టించి విపక్షం లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. బీహార్ సిఎం నితీష్ బెదిరించి లొంగ తీసుకోవడం ఎన్డీఏ ప్రభుత్వం, లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డ మాజీ సిఎం కెసిఆర్, మద్యం కేసులో ఉన్న కవితలు ఈడి, సిబిఐలకు కనపడడం లేదా అన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు బిఆర్ఎస్‌కు అభ్యర్థులు దొరకడం లేదని, అందుకే బిజెపిని గెలిపించేందుకు కెసిఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ చేస్తున్న న్యాయ్‌యాత్ర ద్వారా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్,సారెడ్డి శంకర్‌రెడ్డి, బసవయ్యగౌడ్, భూణావత్ శంకర్‌నాయక్, గోదాల జానకీరాంరెడ్డి, జలందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# నేటి నుండి పల్లెల్లో ప్రత్యేకాధికారుల పాలన

## -మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

గ్రామపంచాయతీల్లో పాలకమండళ్లకు పాలనకు గురువారంతో తెరబడింది. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సుంఖంగా లేకపోవడంతో సర్పంచుల స్థానంలో ప్రత్యేకాధికారులను నియమించినట్లు మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 46 గ్రామపంచాయతీల్లో ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి గెజిటెడ్‌స్థాయికి తగ్గకుండా అధికారులకు ప్రత్యేక పాలన పగ్గాలు అప్పగించినట్లు తెలిపారు. ప్రత్యేకాధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. అలగడప, సుబ్బారెడ్డిగూడెం-సంపత్‌కుమార్(డిఈ అర్‌డబ్ల్యుఎస్), అవంతీపురం, బాదలాపురం-మౌనిక(ఎఇఇఅర్‌డబ్ల్యుఎస్), రాయినిపాలెం, ముల్కలకాలువ, జాలుబావితండా-రఘు(నాయబ్‌తహశీల్దార్), రుద్రారం, లక్ష్మీపురం, కొత్తపేట-నాగరాజు(ఎఇఇ కాడా), కొత్తగూడెం, కృష్ణాపురం -వీరారెడ్డి(ఎంపిఓ), చింతపల్లి, సీత్యాతండా, టీక్యాతం డా-మధుసూద న్‌రావు(ఎఇఇనీటిపారుదలశాఖ),వెంజంకు తండా-పి .కరుణా ర్‌రా వు(కా ర్యాలయ పర్యవేక్షకులు), గూడూరు, హటా ్యతండా, బోట్యానాయక్‌తండా-గుర్రం సరిత(వ్యవసాయాధికారిణి), జప్తివీరప్పగూడెం, బి.అన్నారం, భల్లూనాయక్‌తండా, జటా వత్‌తండా-ఎం.శ్రీనివాసులు(ఎఇఇ), శ్రీనివాస్‌నగర్, దుబ్బతండా, దీరావత్‌త ండా-వెంకటరమణ(ఎఇఇకాడా), తుంగపాడ్, సామ్యాగానితండా, లావు డితం డా-రవి నాయక్(ఉ ద్యానవనశాఖాధికారి), భగ్యగోపసముద్రంతండా, కుంటతండా, చిల్లాపు రం-శ్రీనివాస్‌రెడ్డి(ఎఇఇ), వాటర్‌ట్యాంక్‌తండా, కుర్యా తండా, గోగువారిగూడెం, ఐలాపురం-అర్.రామకృష్ణ(ఎఇఇ), తక్కెళ్లపాడ్, తక్కెళ్ల పాడ్‌తండా, ఉట్లపల్లి-శారద(ఎఇఇ), తడకమళ్ల, జైత్యాతండా, దొండ వారిగూడెం-హరిబాబు(తహశీల్దార్), యాద్గార్‌పల్లి, కల్యాపల్లి, కల్యాప ల్లితండా -గార్లపాటి జ్యోతిలక్ష్మి(ఎంపిడిఓ)లు ప్రత్యేకాధికారులుగా వ్యవహ రించారు. ఇప్పటి వరకు పంచాయతీల నిధుల వినియోగం, సర్పంచులు, ఉపసర్పంచులకు సంయుక్త సంతకాలతో డిజిటల్ కీ ఉండడంతో వారి పదవీకాలం ముగియడంతో వారి స్థానంలో పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారికి జాయింట్ చెక్‌పవర్‌తో నిధులను వినియోగించనున్నట్లు అమె తెలిపారు. అందుకు అనుగుణంగానే సంబంధిత పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీల రికార్డులను స్వాధీనం చేసుకున్నారన్నారు.

# అత్యాచారయత్నానికి పాల్పడిన నాయకుడిపై కేసు నమోదు

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని అశోక్‌నగర్‌కు చెందిన ఓ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తనపై అత్యాచారానికి పాల్పడి వేధింపులకు గురి చేస్తున్నాడని ఓ మహిళ మిర్యాలగూడ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం రాత్రి ఫిర్యాదు చేసింది. పోలీసులు ఫిర్యాదును స్వీకరించకపోవడంతో అందోళనకు దిగడంతో పోలీసులు ఎఫ్‌అర్ఐ నమోదు చేశారు. బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడకు చెందిన ఓ ప్రధాన పార్టీ యువజన నాయకుడు తనను గత కొన్ని నెలలుగా వేధించడంతో పాటు పలు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అరోపించింది. దీంతో తన కుటుంబ సభ్యులతో వచ్చి న్యాయం చేయాలని అందోళనకు దిగడంతో కేసు నమోదు చేశారన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వారిపై చట్టం కఠినంగా శిక్షించాలని ఉన్నప్పటికీ రాజకీయ ఒత్తిళ్లకు లొంగి సామాన్యులకు అన్యాయం చేయడం సరైంది కాదన్నారు. దీనిపై టూటౌన్ సిఐ నర్సింహారావును వివరణ అడగగా యువతి ఫిర్యాదు చేసిన మాట నిజమేనని, కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# వార్త కథనానికి స్పందన

## - మిషన్ భగరధ లీకేజీ గుంత పూడ్చివేత

గరిడేపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



కలుషితమైనా కనిపించడం లేదా అనే శీర్షికకు నేడు వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. అప్పన్న పేట గ్రామశివారులోని భగీరథపైపులైన్ నుంచి లీకేజీ వాటర్‌ను పెద్ద గుంత తీసి స్టోరేజ్ చేసి రైతులు మోటార్ సహాయంతో పొలానికి వాడుతున్న విషయం పొలంనుంచి విషపూరితమైన కలుషితమైన నీరు తిరిగి లీకేజీ ద్వారా పైపులోకి వస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉందని కథనంలో పేర్కొన్న విషయం విదితమే. దీంతో అధికారులు మొదట జెసిబితో పైప్‌లైన్ లీకేజీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన గుంతనుపూడ్చి వేశారు. రెండురోజుల్లో పైప్‌లైన్‌కు ఉన్న లీకేజీని కూడ మరమ్మతు చేయనున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రో క్తం గా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలుచెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సి ంహమూర్తి, అంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోదండరామ్ ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకోవడం తెలంగాణకు ద్రోహం చేయడమే

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకోవడం తెలంగాణకు ద్రోహం చేయడమేనని టిజెఎస్ నాయకులు అన్నారు. గురువారం హుజూర్‌నగర్ టౌన్‌హాల్ ముందు నల్ల రిబ్బన్లతో ఆ పార్టీ కార్యకర్తలు నిరసన తెలిపారు.

# డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటు నమోదు చేసుకోవాలి: తీన్మార్ మల్లన్న

మిర్యాలగూడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక పురస్కరించుకొని నియోజకవర్గ పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు కావాలని రాష్ట్రకాంగ్రెస్ నాయకులు తీన్మార్ మల్లన్న కోరారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓటు నమోదు పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ 1.11.2020 వరకు డిగ్రీ తత్సమాన పట్టా పొందిన వారు ఓటర్లుగా ఈనెల 6లోగా నమోదు చేసుకోవాలని, గతంలో ఓటు వేసిన వారు సైతం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, అర్జున్, సారెడ్డి శంకర్‌రెడ్డి, గోదాల జానకీరాంరెడ్డి, శంకర్‌నాయక్, చలపతిరావు తదితరులు అన్నారు. అనంతరం పట్టా భద్రులకు దరఖాస్తు ఫారాలను తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ నాయకులకు అందజేశారు.

# వీఅర్ఏల వారసులకు ఉద్యోగాలివ్వాలి

మిర్యాలగూడ,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



తమ వారసులకు ఉద్యోగ నియామకపత్రాలు జారీ చేయాలని వయోవృద్ధులైన వీఅర్ఏలు గురువారం మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. 61 ఏండ్లు దాటిన వీఅర్ఏల స్థానంలో వారి వారసులను కొనసాగిస్తామని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఓ 81,88,91లను జారీ చేసిందని, ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 3797 మంది మస్కూరిల వారసులకు ఉద్యోగాలివ్వాలని కోరారు. అర్హత మేరకు పోస్టింగులివ్వాలని ముద్దం నాగరాజు, విజయలక్ష్మి, నాగేశ్వర్‌రావు, యాకోబు, జగపతిలు కోరారు.

# రేపు మీనా కళాశాలలో మెగా ఉచిత వైద్య శిబిరం

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణం రామచంద్రగూడెంలో గల మీనా గ్రూప్ అఫ్ ఇన్నిట్యూషన్స్ అధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఈనెల 3న నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ ఎండి మహిమూద్‌అలీ, డైరెక్టర్ షహాబుతూల్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో అనుభవం ఉన్న డాక్టర్లు పలు రకాల వ్యాధులను అధునాతన పరికరాలతో వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), అర్డీఓ చెన్నయ్య, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌లు హాజరుకానున్నట్ల తెలిపారు.

# గొల్ల కుర్మల ఆత్మీయ సమ్మేళనం

**-గొల్లకుర్మలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు కృషిచేస్తా**

**-ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

*మహబూబాబాద్,ఫిబ్రవరి1,ప్రభాతవార్త*



రాష్ట్రంలోని గొల్లకుర్మలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటుకు కృషిచేస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. గురువారం మహబూ బాబాద్ మున్సిపాలిటి పరిధిలో కురమ సంఘం జిల్లా అధ్యక్షుడు చీర అశోక్ అధ్యక్షతన జరిగిన గొల్లకుర్మల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌తో కలసి మాట్లాడుతూ గత పదేళ్లలో గొల్లకుర్మలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎవరు అధైర్యపడొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో న్యాయం జరుగు తుందన్నారు. త్వరలోనే రాష్ట్ర ముక్య మంత్రిని కలిసి ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరనున్నట్లు తెలిపారు. త్వరలో జరుగబోయే లోక్‌సభ ఎన్నికలకు గొల్లకుర్మలకు కనీసం మూడు స్థానాలు కేటా యించాలని కోరారు. అదేవిధంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు స్థానాలు కేటా యించా రని అందుకు కాంగ్రెస్ అధిష్టా నానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నామన్నారు. గత ప్రభుత్వం గొర్రెలు ఇస్తామని చెప్పి సీట్లు మాత్రం తమవారికే ఇచ్చుకున్నారని ఆరోపించారు. అన్నికులాల వారిగా గొల్లకుర్మలకు 50 సంవత్సరాలకే పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. రుణసౌకర్యం కల్పించి ఆర్థికంగా ఎదుగడానికి దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కంచు ప్రభాకర్, సంపత్, మహేష్, ముత్తయ్య, ఉపేందర్, కుమారస్వామి, మల్లయ్య, శ్రీనివాస్, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల కృషి అమోఘం

**-మాజీ మంత్రి దయాకర్‌రావు**

*పాలకుర్తి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలంలో ఐదేళ్ల పదవీ కాలంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు చేసిన కృషి మరువ లేనిదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో గ్రామా ల్లో అనేక పథకాలు అమలుపరిచి దేశంలో ఏ రాష్ట్రానికి రానన్ని అవార్డులు తెలంగాణకు రావడం గత ప్రభుత్వ పనితీరుకు సర్పంచ్‌లు చేసిన కృషి అన్నారు. గ్రామాల్లో పల్లె ప్రగతి కార్య క్రమం ద్వారా ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు, డంపింగ్‌యార్డు, నర్సరీలు ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. నిస్వార్థంతో సేవలు అంది ంచిన ప్రజాప్రతినిధులుగా సర్పంచ్‌లు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని తెలిపారు. తాను పంచాయతీ రాజ్‌శాఖకు మంత్రిగా గ్రామాల అభివృద్ధికి కృషిచేయడం అనేక అవార్డులు తన శాఖకు దేశ స్థాయిలో రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

**-వీడ్కోలు సమావేశంలో కన్నీటి పర్యంతమైన సర్పంచ్..ఎంపీటీసీ పాలకవర్గం**




పాలకుర్తి మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గం కోఆప్సన్‌ల పదవీకాలం నేటితో ముగియనున్న సందర్భంగా పదవులు అనేవి నీటి మీద బుడగలాంటిదని, పదవులు వస్తుంటాయి పోతుం టాయని ప్రజల గుండెల్లో ఎల్లప్పుడు గుర్తు ండేలా ఉండాలని కన్నీటి పర్యంతమయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, ఉపసర్పంచ్ తరాల చంద్రబాబు, ఎంపీటీసీలు, వార్డుసభ్యులు, కోఆప్సన్ సభ్యులు పాల్గొన్నారు.

# జిపి పాలక వర్గాల పనితీరు బేష్

**గడువు తీరినపాలక వర్గాలకు సన్మానం**

*నెల్లికుదురు,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*



గ్రామ పంచాయతీ పాలకవర్గాలు అభివృద్ధికోసం శాయశక్తులా కృషిచేశారని,గ్రామాల్లో అభివృద్ధి పనులను సాధ్యమైనంత వరకు చేపట్టారని, గ్రామపంచాయతీల పనితీరు బేష్‌గా ఉందని పలువురు స్థానికులు, ప్రజాప్రతినిధులు అన్నారు.ఇటీవల గ్రామపంచాయతీ పాలకవర్గాల పదవికాలం ముగిసి నందున గురువారం మండల కేంద్రం నెల్లికుదురుతోపాటు మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామాల్లోని గ్రామపంచాయతీల్లో పదవిముగిసిన నెల్లికుదురు సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి,ఉప సర్పంచ్ గుండ్లపల్లి యాకన్నలతో పాటు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు,బ్రాహ్మణకొత్తపల్లి సర్పంచ్ చింతకుంట్ల యాకన్న,ఉపసర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్‌తోపాటు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు అయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు,అశ్వనిల అధ్యక్షతన అయా గ్రామాల ప్రజలు, నాయకులు,ప్రముఖుల సమక్షంలో అయా గ్రామ పంచాయతీల్లో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అయా కార్యక్రమాల్లో నెల్లికుదురులో ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్,వివిధ పార్టీలకు చెందిన నాయకులు, పురప్రము ఖులు, వార్డు సభ్యులు,గ్రామపంచాయతీ సిబ్బంది. బ్రాహ్మణ కొత్తపెల్లిలో వార్డు సభ్యులు,గ్రామపంచాయతీ సిబ్బందిపాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులకు అవగాహన

*నెల్లికుదురు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

ఆయిల్‌ఫామ్ పంటసాగులో రైతులు నూతన యాజమాన్య పద్దతులను అవలంబించడం ద్వార అధిక దిగుబడితో కూడిన లాభాలతో కూడిన పంటను దిగుబడి చేసుకొవచ్చునని జిల్లా ఉద్యానవన అధికారి సూర్యనారాయణ రైతులకు సూచించారు.గురువారం మండలంలోని ఆలేరు గ్రామ పరిధిలోని రైతు రూపిరెడ్డి గోపాల్‌రెడ్డి ఆయిల్‌ఫామ్ తోటలో రైతులకు అవగాహణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండలంలో 87మంది రైతులు 595 ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ పంటను సాగు చేస్తున్నారన్నారు.ఆయిల్‌ఫామ్ సాగుతో కోతుల బెడద,దొంగల బెడద ఉండదని,చీడపీడల తెగుళ్ళవంటి నష్ట చాల తక్కువగా ఉన్నందున అసక్తి కలిగిన రైతులు ప్రభుత్వం అందచేస్తున్న సబ్సిడీని వినియోగించుకుని ఆయిల్‌ఫామ్ సాగుపై మొగ్గు చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటీసి ముఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి,మండల వ్యవసాయశాఖ అధికారి రవీందర్‌రెడ్డి,హార్టీకల్చర్ అధికారి రాకేష్,రైతులు పాల్గొన్నారు.



## నేటి నుండి గ్రామాల్లో అధికారుల పరిపాలన

**-ప్రతి గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారి**

*మహబూబాబాద్,ఫిబ్రవరి1,ప్రభాతవార్త*




నేటి జిల్లాలో ప్రతి గ్రామంలో అధికారుల పరిపాలన కొన సాగ నుంది. గత ఐదు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల పదవి కాలం గురు వారంతో ముగి సింది. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేయడంతో ఇప్పట్లో ఎన్నికలు ఉండకపోవడంతో ప్రతి గ్రామపంచాయతీకి ఒక ప్రత్యేక అధికారిని నియమించి పరిపాలన కొనసాగిస్తామని డిపిఓ వెల్లడించారు. గ్రామ కార్యదర్శితో ప్రత్యేక అధికారి సమన్వయంతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తారని తెలిపారు. జిల్లాలో మొత్తం 461గ్రామ పంచాయతీలు ఉన్నాయని వాటన్నింటికి ప్రత్యేక అధికారులను ఆయా శాఖల నుండి గ్రామాలకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. నేటి నుండి పంచాయతీ కార్యదర్శికి, గ్రామ ప్రత్యేక అధికారికి చెక్‌పవర్ ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని గ్రామానికి చెందిన ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఆ గ్రామానికి అందేలా చూస్తారని అన్నారు.

## జిల్లాలో ప్రారంభమైన ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు

*జనగామ టౌన్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలో నిర్వహించిన పలు పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరీక్షా నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో గురువారం నుంచి మొదటి విడత ఫిబ్రవరి 1నుంచి 5వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభం కాగా, విద్యార్థిని విద్యార్థులు ఉదయం 9గంటలనుంచి 12గంటలకు నిర్వహించే పరీక్షకు 266మంది విద్యార్థులు హాజరు కావాల్సిన ఉండగా 256మంది విద్యా ర్థులు హాజర య్యారు. పది మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా ఒకేషనల్‌కు పరీక్షలకు మొత్తం విద్యార్థులు 516మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 455మంది విద్యార్థులు హాజరు కాగా, 61మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరిగే పరీక్షలకు జనరల్ పరీక్షలకు హాజరు కావాల్సిన విద్యార్థులు 212మంది కాగా, 204మంది విద్యార్థులు హాజరు కాగా, ఏడుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ పరీక్షకు 502మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 474మంది హాజరు కాగా, 28మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఈసందర్భంగా పరీక్షలు నిర్వహించిన జనగామ ప్రభుత్వ జూనియర్ కాలేజీ (బాలికలు) సెంటర్లను డీఐఈవో శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు. అలాగే నర్మెట లోని మోడల్ జూనియర్ కాలేజీని సందర్శించి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు.

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన కాంగ్రెస్ నాయకులు

*మహముత్తారం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*



రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవ హారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ని మర్యాద పూర్వకంగా రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి, మహముత్తారం మండల కో-ఆప్షన్ మెంబర్ నజీర్‌ఖాన్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బౌతు రాజేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు గావిడి నరేష్‌లు గురువారం కలుసుకున్నారు. ఈసందర్భంగా పలు విషయాలను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

# సమస్యల సాధనకు ఉద్యమిద్దాం

**-జర్నలిస్టుల సమస్యల పరిష్కార ఐక్యత సమావేశం పిలుపు**

ప్రభాతవార్త- బాలసముద్రం: జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులందరు కలిసి ఉద్యమించాల్సిన అవసరం ఉందని జర్నలిస్టుల సమస్యల పరిష్కార ఐక్యత సమావేశం అభిప్రాయ పడిందని... తమ సమస్యల సాధన కోసం జర్నలిస్టులందరు కలిసికట్టుగా ఉద్య మించా ల్సిన అవసరం ఉందని సీనియర్ జర్న లిస్టు నాంపల్లి నంబూద్రిపాద్ అన్నారు. గురు వారం జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉద్యమిద్దాం అనే నినాదంతో హన్మకొండలోని తోటాస్ బ్యాంకెట్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో జర్నలిస్టులు అధి సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఈ



సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామిని ఇప్పటి వరకు నెరవేర్చలేదన్నారు. గత పాలకవర్గం ప్రెస్‌క్లబ్ ధనాన్ని దుర్వినియోగం చేసిందని ఆరోపణలు చేసిన ప్రస్తుతం పాలకవర్గం ఆ డబ్బులను రాబ ట్టడంలో విఫలం అయిందన్నారు. జర్న లిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవే ర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు వేణుమాధవ్, చెన్నరామకృష్ణ, టి.వి. రాజుగౌడ్, తక్కళ్లపెల్లి శ్రీనివాస్, ఎండి శంషొద్దీన్, శివశంకర్, జర్నలిస్టులు, లక్ష్మీ నారాయణ, ఎం.ఎస్.రావు, గడ్డం రాజేందర్, నమిండ్ల ప్రమోద్, దురిశెట్టి మధుకర్, తదితర జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**అడహక్ కమిటీ ఏర్పాటు....**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టుల ఆధ్వర్యంలో జర్నలిస్ట్ పోరాట ఐక్య వేదిక ఆవిర్భావించింది. వేదిక అడహక్ కమిటీ ఏర్పాటు చేశారు. జర్నలిస్టు పోరాట ఐక్యవేదిక కన్వీనర్‌గా నాంపల్లి నంబూద్రి, సభ్యులుగా చెన్న రామకృష్ణ, నూటెంకి ప్రభాకర్, సయ్యద్ ముగ్దుమ్, సిరిపురం తిరుపతిరెడ్డి, అనంతుల రమేష్, ఎండి శంషొద్దీన్, శివశంకర్, లక్ష్మీ నారాయణ, బూజుగుండ్ల శ్రీనివాస్, ముఖ్య సలహా దారుడిగా టి.విరాజుగౌడ్‌ను ఎన్ను కున్నారు.




## బిఆర్ఎస్ పార్టీ అధినేతకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్‌ను మాజీ ఎమ్మెల్యేనయ నన్నపునేని నరేందర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. గురువారం హైదరా బాద్‌లోని అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్‌లో బిఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి సిఎం, గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసిఆర్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల వేగాన్ని నియంత్రించాలి

**రోడ్డు ప్రమాదాలు నివారించాలి**

పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త

వరంగల్ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా వరంగల్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ ఆదేశాల మేరకు అలాగే వరంగల్ ట్రాఫిక్ ఏసిపి ఎం.భోజరాజు సూచనల మేరకు ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ పిట్టల వెంకన్న గురువారం ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టారు. సికెఎం కళాశాల నుంచి దేశాయిపేట రోడ్డుపైన, వడ్డేపల్లి చెరువు దగ్గర నిలిపి ఉన్న ఇసుక ట్రాక్టర్లు, అలాగే దేశాయిపేట రోడ్డు నుంచి వేణుమాముల మార్కె ట్‌కు వెళ్లే భారీ వాహ నాలు, ఇతర వాహనాల యొక్క వేగాన్ని నియంత్రించుటకు





స్థానిక కార్పొరేటర్ సురేష్ జోసి, యూత్ సాయంతో రోడ్డుపై ఇసుక డ్రమ్ములు ఏర్పాటు చేయించారు. డ్రమ్ములకు రేడియం స్టిక్కర్లు అతికించి, బారికేడ్లు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా వరంగల్ ట్రాఫిక్ పోలీసులు తీసుకునే చర్యలకు ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

## గ్రామాల ప్రత్యేకాధికారులు వీరే

ఐనవోలు,ఫిబ్రవరి01,ప్రభాతవార్త

గ్రామ సర్పంచ్‌ల పదవి కాలం ముగిసిన నేపథ్యంలో 16 గ్రామ పంచా యితీలకు గ్రామ ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపిడీవో వెంకట రమణ గురువారం తెలిపారు. ఐనవోలు , ఉడుతగూడెం గ్రామ పంచాయితీలకి తహశీల్దార్ కె.విక్రమ్‌కుమార్, కక్కిరాలపల్లి గ్రామ పంచాయితీకి ఇరిగేషన్ ఏఇఇ ఎస్.ప్రశాంత్, గర్మిళ్లపల్లికి ఇరిగేషన్ ఏఇఇ బి.రాజు, కొండపర్తికి ఇరిగేషన్ డిఇఇ ఎం.శంకర్, లింగమోరిగూడెం, పంతిని, పెరుమాండ్లగూడెం, ఎంపిడీవో జి.వెంకట రమణ, ముల్కల గూడెం,నర్సింహులగూడెం గ్రామా లకి ఎంపీవో జి.రఘుపతిరెడ్డి, నంద నంకి ఇరిగేషన్ ఏఇఇ జీవన్, పున్నే లుకు ఏవో అడప కవిత,రాంనగర్‌కి పిఆర్ ఏఇ జి.కార్తిక్, రెడ్డిపాలెంకి డిప్యూ టి తహశీల్దార్ ఏ.అనిల్ కుమార్,వనమాలకనపర్తికి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఇఇ కె.రవికుమార్‌వెంకటాపురం గ్రామ పంచాయితీకి సెరికల్చర్ ఎస్‌వో సిహెచ్ తిరుపతిరెడ్డిలను నియ మించినట్లు ఎంపిడీవో తెలిపారు.

# రూ.47.66లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్ ఆమోదం

**మొదటి పేజి తరువాయి**

రెండు నెలల్లో జరుగనున్న లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా ప్రధాని మోదీ సర్కారు మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఎలాంటి వాతలు, ధరల పెంపు లేకుండా ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓటాన్ అకౌంట్ పద్దును పార్లమెంట్‌లో గురువారం ప్రవేశపెట్టారు. బడ్జెట్ పరిమాణం మొత్తం రూ.47.66లక్షల కోట్లు కాగా, వివిధ మార్గాల ద్వారా ఆదాయం రూ.30.80లక్షల కోట్లుగా అంచనా వేశారు. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుత ప్రగతిని సాధించబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. సుమారు గంటన్నరపాటు ఎలాంటి పేపర్లు లేకుండా డిజిటల్ ట్యాబ్‌తో బడ్జెట్ ప్రసంగం చదివారు. ఈ బడ్జెట్‌పై జిల్లాలో వివిధ వర్గాల నుంచి భిన్న అభిప్రాయాలు వెలువడుతున్నాయి.

**ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని.. : తిప్పర్తి రాఘవరెడ్డి,సీనియర్ చార్టర్డ్ అకౌంటెంట్**

ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తయారుచేసిన బడ్జెట్ అని హన్మకొండకు చెందిన సీనియర్ చార్టర్డ్ అకౌంటెంట్ తిప్పర్తి రాఘవరెడ్డి తెలిపారు. ఈ రోజు ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ అభివృద్ధే లక్ష్యంగా తయారు చేశారని చెప్పారు. ముఖ్యంగా ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తయారుచేసిన బడ్జెట్ కావడంతో ఎలాంటి మినాయింపు ఇవ్వలేదన్నారు. అలాగే యువతకు నామమాత్ర వడ్డీలేదా అసలు వడ్డీ లేకుండా దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడం కోసం లక్ష కోట్ల రూపాయలతో కార్పస్‌ఫండ్ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. కానీ, ఉద్యోగులకు ఎలాంటి పన్ను రాయితీ ఇవ్వలేదన్నారు.



**అంకెల గారడీ : తక్కళ్లపల్లి శ్రీనివాస్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రానున్న లోక్‌సభ ఎన్నికల వేళ అంకెల గారడీతో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. దేశ సంపదను కార్పొరేట్ వర్గాలకు దోచిపెడుతూ పేదరికం లేని భారత్ నిర్మిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికలలో ఓట్లు దండుకోవాలని ప్రయత్నమే తప్ప పేదలకు ఒరిగేదేమీ లేదని ఆరోపించారు.

## జాతీయ హోమియో సెమినార్‌ను విజయవంతం చేయాలి

**డాక్టర్ పావుశెట్టి శ్రీధర్‌కరపత్రం ఆవిష్కరణ**

ప్రభాతవార్త సుబేదారి : జాతీయ హోమియో సెమి నార్‌ను విజయ వంతం చేయా లని ఇండి యన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియో పతిక్ ఫిజీషి యన్స్ (ఐఐహెచ్‌పి) తెలంగాణ ఉపా ధ్యక్షుడు డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ పిలుపు నిచ్చారు. జాతీయ హోమి యో సెమినార్‌ను కరపత్రాన్ని గురువారం హనుమకొండలో ఆవిష్క రించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పావుశెట్టి శ్రీధర్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ పంజాగుట్ట శ్రీనగర్ కాలనీ లోని సత్యసాయి నిగమంలో ఈ నెల10,11 వ తేదీల్లో ఐఐహెచ్‌పి తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో హోమియోపతి జాతీయ సెమినార్‌ను నిర్వహి స్తున్నట్లు తెలిపారు. హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బీమగాని లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలో హోమియోపతి డాక్టర్లు హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిలా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పి. కమల్‌కిషోర్, కోశాధికారి డాక్టర్ బాసాని శ్రీకాంత్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ బి. పవన్‌కుమార్, సభ్యుడు శివకుమార్‌రెడ్డి,పాల్గొన్నారు



## ముత్తికుంట చెరువు తూముకు మరమ్మతులు చేపట్టాలి

గార్ల, ఫిబ్రవరి01 ప్రభాతవార్త:

మండలంలోని గోపాలపురం రెవిన్యూ పరిధి ముత్తి కుంట చెరువు తూము మరమ్మతులకు నోచుకోక నీరు వృధాగా పోతున్నాయని తక్షణమే మర మ్మతులు చేపట్టాలని రైతులు రున్వాల్ వీరన్న, సైదులు, రైతులతో కలిసి కోరారు. రైతుల వినతి మేరకు ఈవిషయమై గురువారం ఏఈఈ వంశీ చెరువుతూమును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయకట్టు రైతులు మాట్లాడుతు చెరువు తూము పూర్తిగా పగిలిపోయిందని మిషన్‌కాకతీయ పనుల కింద కొత్తగా తూము నాసిరకంగా పనులు చేయడం జరిగిందని దీంతో చెరువులోని నీళ్ళు వృధాగా పోతున్నాయని, ఆయకట్టు పొలాలకు నీరందక పొలాలు ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తూము పగిలిపోయి నాలుగు సంవత్సరాలు కావస్తుందని తక్షణమే తూమును పరిశీలించి నిర్మాణం చేపట్టి రైతులను ఆదుకోవాలని ఈసందర్భంగా రైతులు ఏఈకి వినతి పత్రం అందించి కోరారు.



ఈకార్యక్రమంలో రాజేష్, మోహన్, అనిల్, తదితరులున్నారు.

జనగామ వార్త

# ప్రభుత్వం విద్యారంగాన్ని పరిరక్షించాలి

*లింగాలఘణపురం, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త) :*

రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యరంగాలను పరిరక్షించాలని టీపీటీఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు యెనగందుల వజ్రయ్య, జిల్లా కార్యదర్శి ఉప్పల శ్రీహరి కోరారు. మండలకేంద్రంలో రాష్ట్ర ద్వితీయ మహాసభల గోడపత్రిక, మండల నోడల్ అధికారి విష్ణుమూర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, మండల బాధ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులన్నింటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 317బాధిత ఉపాధ్యాయులకు సత్వర న్యాయం చేయాలని కోరారు. ఈనెల 11, 12తేదీలలో



ఖమ్మంలో జరిగే రాష్ట్ర ద్వితీయ విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గణేష్, కార్యదర్శి శివకుమార్, వర్ధరాములు, ప్రవీణ్‌కుమార్, రాములు, సత్యనారాయణ, నర్సింహారావు, నరేందర్, శ్రీనివాస్, సంపతయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల ప్రత్యేకాధికారులు వీరే

*బచ్చన్నపేట, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త) :*



మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్ పదవీకాలం ముగియడంతో గురువారం నుంచి ప్రత్యేకాధికారుల పాలనకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈమేరకు ఎంపీడీవో రఘురామకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలకు జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఆదేశాల మేరకు ప్రత్యేకాధికారులను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఆలీంపూర్, గంగాపూర్, నాగిరెడ్డిపల్లికి మండల వ్యవసాయాధికారి విద్యాకర్‌రెడినడ, బచ్చన్నపేటకు డీఏవో వినోద్‌కుమార్, తమ్మడపల్లి, నక్కవాని గూడెంకు ఎంపీడీవో రఘురామకృష్ణ, రామచంద్రాపూర్, ఇటికాలపల్లి, గోపాల్‌నగర్‌కు ఇరిగేషన్ ఏఈ రాజు, చిన్నరామన్‌చర్ల, పోచన్నపేట, నారాయణపూర్‌కు తహసీల్దార్ విశాలాక్షీ, కట్కూర్, బండనాగారం వీఎస్ఆర్ నగర్‌కు పీఆర్ఏఈ శ్రీనివాసరావు, కేశిరెడ్డిపల్లి, బోనకొల్లూరుకు మిషన్‌భగీరథ ఏఈ వేణుగోపాల్, మన్‌సాన్‌పల్లి, సాల్వాపూర్, పడమటికేశ్వాపూర్‌కు రామారావు, కొన్నె, దబ్బగుంటపల్లి, లింగంపల్లికి ఇరిగేషన్ ఏఈ హన్మంతు, బసిరెడ్డిపల్లి, కొడ్వటూరు, లక్ష్మాపూర్‌కు నయాబ్ తహసీల్దార్ ఖాసీంలను కేటాయించినట్లు ఎంపీడీవో తెలిపారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం

*తరిగొప్పుల, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త) :*



సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యుల పదవీ ముగియడంతో సన్మాన కార్యక్రమాన్ని మండలకేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, జీపీసిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. గడిచిన వారి పదవీకాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ఒడిదుడుకులు తీపి గుర్తులు చర్చించుకుని ఒకరినొకరు అభినందనలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ దామెర ప్రభుదాస్, ఉపసర్పంచ్ అంకం శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడ్డి, ఎంపీవో మిస్బా ఆలం, నాయకులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, చిలువేరు లింగం, అంకం రాజారాం, నేతుల సత్తయ్య, యాదగిరి, జైపాల్, ఏఎన్ఎం వసంతరాణి, వార్డుసభ్యులు అంగన్‌వాడీ ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై కళాజాత

*తరిగొప్పుల, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త) :*



మండల పరిధిలోని కొత్తతండా గ్రామ పంచాయతీ ఆవరణలో జనగామ జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి స్టేషన్‌ఘన్‌పూర్ టీం ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ తమ ఆటపాటలతో గురువారం కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ గడిపె బాలయ్య, పిన్న మల్ల సాంబయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, బావండ్లపల్లి చిరంజీవి, సంపత్‌కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ లక్ష్మీనారాయణనాయక్ దరఖాస్తు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



మహబూబాబాద్ ఎస్టీ రిజర్వుడు పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్‌పార్టీ పీసీసీ సభ్యుడు లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ దరఖాస్తు చేశారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అయిన గాంధీ భవన్‌లో కార్యాలయం ఇన్‌చార్జికు దరఖాస్తు అందించారు. ఈసందర్భంగా లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించానని, అయినప్పటికీ పార్టీ అధిష్ఠానం కోరిక మేరకు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి గెలుపుకోసం అనునిత్యం ప్రజలలో ఉండి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి గెలుపులో చాలా కష్టపడి పనిచేశానని ఆయన తెలిపారు. అధిష్ఠానం వచ్చే ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తామని రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ పెద్దలు మాట ఇచ్చినందున తాను మహబూబాబాద్ పార్లమెంట్‌పోటీకి సిద్ధంగా ఉన్నానని డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ తెలిపారు. పార్టీ అధిష్ఠానం తప్పకుండా టికెట్ కేటాయిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు కాంగ్రెస్‌పార్టీకి ఓటువేసి గెలిపించాలని డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ విజ్ఞప్తిచేశారు.

## శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

*జనగామ టౌన్, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త) :*



బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని, అదేవిధంగా అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జనగామ జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షుడు బానోతు రామకోటి నాయక్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2018సంవత్సరం నుంచి శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ బంజారా జాతికి చేసిన సేవలను గుర్తిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఒక్కొక్కజిల్లాకు కోటిరూపాయలను కేటాయిస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదన్నారు. బంజారాల ఆత్మగౌరవాన్ని సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించే దిశగా ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జయంతిని ఎంతో ఘనంగా నిర్వహించే ప్రక్రియలో భాగంగా జిల్లాలో దాదాపు 40శాతం ఉన్న గిరిజనుల ఆరాధ్య దైవం జయంతిని జిల్లాలో అధికారంలో ఉన్న నాయకులు, అధికారులు ఏదో ఒక ఫంక్షన్‌హాల్‌లో జరపడం సరికాదన్నారు. జనగామ పట్టణంలో నాటి ప్రభుత్వం రెండుకోట్లతో బంజారా భవనాన్ని మంజూరు చేయడంజరిగిందని, ఆభవనాన్ని పూర్తిచేసి ఆ భవనంలోనే సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను జరుపాలని కోరారు. త్వరలో జరగబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

## పంచాయతీ పాలకవర్గానికి ఘనంగా సన్మానం

*రఘునాథపల్లి, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త) :*



సర్పంచ్, వార్డుసభ్యులు అధికారం చేపట్టి గురువారం నాటికి పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ఐదుసంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలకేంద్రంలోని కమ్యూనిటి హాల్ వద్ద జీపీ సెక్రటరి కవిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన జీపీ పాలకవర్గం వీడ్కోలు కార్యక్రమానికి సర్పంచ్ పోకల శివకుమార్, వార్డుసభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నా గ్రామపంచాయతీ సెక్రటరీ కవిత, ఎంపీటీసీ పెర్ని ఉష, సర్పంచ్‌వార్డుసభ్యులు, కోఆప్షన్ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందించి మెమెంటోలు అందించి వీడ్కోలు పలికారు. అనంతరం మండల ఆర్యవైశ్యసంఘం నాయకులు కూరెల్లి ఉపేందర్ ఆధ్వర్యంలో సర్పంచ్ శివకుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి మెమోంటోను అందించి అభినంద ంచారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు బచ్చు చిరంజీవులు, శంకర్ లింగం, సోమేశ్వర్, పోరెడ్డి రాఘవరెడ్డి బిర్రు మధు, కారోబార్ అజ్మత్, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాంఘిక శాస్త్ర ప్రతిభ పరీక్ష నిర్వహణ

*పాలకుర్తి, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో విద్యార్థులు సమాజంపట్ల అవగాహన పెంచుకుని పోటీపరీక్షలకు సిద్ధమవ్వడానికి సాంఘిక శాస్త్ర టాలెంట్ పరీక్షలు దోహదపడుతాయని తెలంగాణ సోషల్ ఫోరం మండలశాఖ కన్వీనర్ బలుగుల ఉప్పలయ్య అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి టాలెంట్ పరీక్ష ఇంగ్లీష్ మీడియంలో ప్రథమస్థానం కె.అంజలి (మల్లంపల్లి), ద్వితీయస్థానం కె.శాంభవి(పాలకుర్తి), తృతీయస్థానం ఎ.మానస (వెన్నూరు), పి.భావన(ముత్తారం), తెలుగుమీడియంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎన్.చరణ్, బి.బన్నీ, వి.వినయ్ జడ్పీహెచ్ఎస్ బొమ్మెర విద్యార్థులు ఈనెల 3న జిల్లాస్థాయిలో జరిగే సోషల్‌స్టడీస్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికయ్యారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమేష్ పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, పాషా, శ్రీరంగాచారి, సుమత, కేదారేశ్వరి పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు ఘనంగా వీడ్కోలు

*చిల్పూర్, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త) :*

చిల్పూర్ మండలం చిల్పూర్ గుట్ట సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్‌కు గ్రామ ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఐదుసంవత్సరాల నుంచి చేసినటువంటి పనులను గుర్తుచేసుకుంటు బుగులు వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో కూడిన ఫోటోను బహుమతిగా అందచేసి కృతజ్ఞతలు తెలిపారు.

# రోజ్గార్ దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ప్రతి గ్రామం నుండి సుమారు 100 మంది కూలీలను రోజ్గార్ దివాస్ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం సంపత్ రావు ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ 15వ ప్రజా వేదిక ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముందుగా గత 11 రోజులుగా మండలంలోని ఆయా గ్రామాలలో 2022-2023 సంవత్సరం జరిగిన ఉపాధి హామీ పనులపై తనిఖీ బృందం విచారణ కార్యక్రమం చేపట్టారు. ఆయా గ్రామాలలో జరిగిన పనులపై గ్రామా వారిగా తనిఖీ బృందం అధికారులకు చదివి వినిపించారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సంపత్ రావు మాట్లాడుతూ గత సంవత్సరం సుమారు నాలుగు కోట్ల రూపాయల ఉపాధి హామీ పనులు



జరిగాయని ఇందులో రూ.3,81,45.778 చెల్లింపులతో పాటు పనులు జరగగా రూ.20,95,989 మెటీరియల్కు ఖర్చు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. మండలంలోని ఏ గ్రామంలో సైతం ఉపాధి హామీ పథకానికి సంబంధించిన నిధులు దుర్వినియోగం కాకపోవడం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం రోజ్గార్ దివాస్ కార్యక్రమం కింద కూలీలకు ఉపాధి హామీ పథకంపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించి ప్రతి గ్రామంలో నుండి 100 మంది కూలీలు ఈ పథకంలో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని ఆయన పంచాయతీ కార్యదర్శులను ఫీల్డ్ అసిసెంట్లను ఆదేశించారు. నల్లబెల్లి మండలం వ్యవసాయ ఉద్యానవన పంటలపై ఎక్కువగా రైతులు కూలీలు ఆధారపడి ఉండడం చేత వనుల్లో ఉపాధి హామీ వనులలో ఈ సంవత్సరం వెనుకపడ్డారని ఆయన పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో కలిపి సుమారు 3000 మంది కూలీలకు పైగా ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకునే విధంగా ఎప్పటికప్పుడు సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్ వసుమతి, ఉపాధి హామీ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ రాష్ట్ర టీం మానిటర్ వేణు, జిల్లా విజిలెన్స్ అధికారి పద్మనాభరెడ్డి, జిల్లా జూనియర్ విజిలెన్స్ అధికారి మాధవి, జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి రమణ, ఎంపీడీవో విజయ్కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ఏపీవో వెంకటరమణ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిసెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది సామాజిక తనిఖీ బృందం తదితరులు పాల్గొన్నారు.




## యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడిగా తోటకూరి రాజు ఎన్నిక

దుగ్గొండి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన తోటకూరి రాజు యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారన్నారు. మండలంలోని గిర్నిబావిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ యాదవులకు 5వేల కోట్లతోనే యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. యాదవులకు రెండో విడుత గొర్లెలను లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. ఐలోని మల్లికార్జున స్వామి దేవాలయానికి యాదవులను చైర్మన్గా నియమించాలన్నారు. ప్రతి గ్రామంలో గొర్రె కాపరులకు చెరువు శిఖాలు కేటాయించాలన్నారు. గొర్లెలకు మేత కోసం తుమ్మలను పెంచి ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నిక జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారన్నారు. నా ఎన్నికకు సహకరించిన యాదవ బాంధవులకు జాతీయ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ రవీందర్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో గురువారం నర్సంపేట ఆర్బిఎస్కే ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్ని రకాల వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. మన చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజుల, సిబ్బంది అన్నపూర్ణ, దివ్య, రమ్యశ్రీ, శ్రీదేవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఖానాపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త




ఖానాపురం గ్రామ మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ గురువారం సంఘం కార్యాల యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాగం సాంబయ్య, ఉపాధ్యక్షుడుగా గొట్టం సోమయ్య, కార్యదర్శిగా పంతిని వెంకటేశ్వర్లు, కోశాధికారిగా అన్నం ప్రకాష్, గౌరవ సలహాదారులుగా జ్యోతుల బిక్షమయ్య, పౌర అధ్యక్షుడుగా కందుల శ్రీను, కమిటీ మెంబర్లుగా రాగం సత్యం, మానపల్లి వెంకన్న, కందుల రవీందర్, కొత్త వీరన్న, అన్న మోహన్, కందుల వెంకన్న, సంక్రాంతి సురేష్, కామిశెట్టి గాంధీ, అన్నం కొమురయ్య, ఉప్పు చంద్రయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. సంఘం అభివృద్ధి కోసం తోడ్పాడుతామని వాగ్దానం చేశారు. మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## లింగవివక్షతను అధిగమించాలి

**- చైల్డ్వెల్ఫేర్ అధికారిణి హర్షిత**


నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



లింగవివక్షతను బాలికలు అధిగమించాలని చైల్డ్వెల్ఫేర్ అధికారిని హర్షిత కోరారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బీటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైల్డ్ వెల్ఫేర్ అధికారిని హర్షిత హాజరయ్యారు. ఈ సందర్భంగా హర్షిత జెండర్ ఈ క్వాలిటీ, లింగ సమానత్వం గురించి క్లుప్తంగా వివరించారు. కౌమార దశలో శరీరంలో వచ్చే మార్పులు, బాలికలపై జరిగే లింగ వివక్షతను గుర్తించి వివరించారు. ఈ వివక్షతలను అధిగమించేలా ఉండటానికి ఏమేం చేయాలో బాలికలకు సూచించారు. ఈ క్రమంలో 1098 నెంబర్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో నిర్భయ లాంటి చట్టాల గురించి సైతం వివరించారు. జెడ్పిఎస్ఎస్ పాఠశాల హెడ్మాస్టర్ రమాదేవి, అంగన్వాడీ సూపర్వైజర్ పారిజాతం, అంగన్వాడి టీచర్లు, నాంపల్లి రమాదేవి, సుమత, సరోజన, దేవయాని, ఏఎన్ఎం సరిత, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంకెల గారిడితో నయవంచనకు గురిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం

నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ దేశ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ఎన్నికల లబ్ధిపొందేందుకు నయవంచనకు పాల్పడే విధంగా ఉందని అంకెల గారెడిని తలపిస్తుందని అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈ మేరకు పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్పై పెద్దారపు రమేష్ స్పందిస్తూ 47లక్షల 66వేల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెడుతున్నామని గొప్పలు చెబుతూనే ఆదాయం మాత్రం కేవలం 30లక్షల 80వేల కోట్ల రూపాయలు చూపించారని ఆచరణలో ఇది ఎంతవరకు అమలు జరుగుతుందో అర్థమవుతుందన్నారు. గత బడ్జెట్లో ప్రవేశపెట్టిన లక్షల కోట్ల రూపాయలు ఎంత మేరకు ఖర్చు చేశారో బహిరంగంగా ప్రకటించకుండా అసలు చెప్పిన విధంగా ఖర్చు చేయకుండా తమ ఇష్టానుసారంగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా డబ్బులు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం మళ్లీ అదేవిధంగా మోసం చేసే ప్రక్రియకు పూనుకున్నదని రైతుల వ్యవసాయ సంక్షేమానికి కేవలం 1,27,000 కోటల రూపాయలు కేటాయిస్తున్నట్లు ప్రకటించి చేతులు దులుపుకుందని, 2019 బడ్జెట్ నుంచి వ్యవసాయ రంగానికి క్రమంగా నిధులు తగ్గిస్తూ ప్రస్తుతం కేవలం మూడున్న శాతానికి కేటాయింపులు జరిపారని అలాగే రసాయనాలు, ఎరువుల కోసం రాయితీల పేరుతో కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు లక్షల అరవై ఎనిమిది వేల కోట్లు ప్రకటించారని రైతుల పంటలను నిలువ చేసుకోవడానికి మార్కెటింగ్ చేయడానికి ఉపయోగపడే విధంగా కనీస దరల నియంత్రణ నిధి మద్దతు ధర అమలు కోసం రైతుల పంటలు కొనుగోలు చేయడం దేశీయ వ్యవసాయాన్ని కాపాడడం కోసం అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్న దేశాయీ వ్యవసాయాన్ని కాపాడడం కోసం అప్పుల పాలైన ఆత్మహత్య చేసుకున్న నన్నాచిన్న కారు రైతుల కుటుంబాలను ఆదుకోవడం కోసం ఎలాంటి ప్రకటన చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగు ఉపాధి కల్పన మహిళా సంక్షేమం, ఉచిత విద్య విధానం మౌళి సదుపాయాల కోసం కేటాయించిన బడ్జెట్ నామమాత్రమేనని గత బడ్జెట్లో ప్రకటించిన పేదలకు ఇండ్ల నిర్మాణం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉండగా కొత్తగా రెండు కోట్ల నిర్మాణం చేపడుతామని ప్రకటించడం సిగ్గుచేటన్నారు. వాస్తవాలపై ఆధారపడి దేశ ప్రజలకు ఉపయోగపడే విధంగా రైతులు కూలీలు కార్మికులను ఆదుకునే విధంగా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టాలి తప్ప వచ్చే ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ఓటర్లను మభ్యపెట్టేవిధంగా బడ్జెట్ రూపకల్పన చేయడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అంకెల గారిడిని మరిచి దేశానికి వెన్నుముఖ అయినా రైతన్నల సంక్షేమం కోసం కార్మికులు కూలీలు వివిధ తరగతుల ప్రజల కోసం తగిన విధంగా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.

## ఓటరు నమోదు ఇన్చార్జిగా రమేష్

నల్లబెల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ నల్లబెల్లి మండలం ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ఇన్చార్జిగా మూడు చెక్కలపల్లి గ్రామానికి చెందిన వంగ రమే ష్ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఎమ్మెల్సీ ఓటరు నమోదు మండల ఇన్చార్జిగా వంగ రమేష్ను నియమించినట్లు ఆయన తెలిపారు. అనంతరం నియామక పత్రాన్ని రమేష్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్ గౌడ్, మాజీ మార్కెట్ ప్రెసిడెంట్ మాలోతు చరణ్ సింగ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, నాయకులు ఆంగోతు పుల్సింగ్, ద్యాగల కృష్ణ, ఉమ్మడి కుమార్స్వామి, రఘు, అఖిల్, మధు, అనిల్, చందు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# మహర్షి వాల్మీకి అవార్డు జాతీయ అవార్డుకు రామస్వామి ఎంపిక

భూపాలపల్లి, ఫిబ్రవరి01, (ప్రభాతవార్త)
బహుజన సాహిత్యా అకాడమీ జాతీయ అవార్డు మహర్షి వాల్మీకి అవార్డుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన బుర్ర రామస్వామి ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలోని గండమనేని శివయ్య మెమోరియల్ ట్రస్ట్ భవన్‌లో 17 రాష్ట్రాలకు చెందిన 500 మంది ప్రతినిధులు ఈ సమావేశంకు హాజరు అయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంకు చెందిన బుర్ర రామస్వామి 1980 నుండి ఆధ్యాత్మిక ధార్మిక అయ్యప్పమాల 44 సార్లు వేసుకొని గురుస్వామిగా ఇప్పటి వరకు సుమారు 4000 మంది స్వామి భక్తులకు మాలవేసి 3000 మందికి ఇరుముడి కట్టి శబరిమల యాత్ర తీసుకెళ్లి గురుస్వామిగా 1500 పడిపూజలు చేయటం జరిగింది. భూపాలపల్లి పట్టణంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణంలో తమ వంతు కృషి చేయగా సనాతన ఆచార వేద జ్ఞాన ధర్మాన్ని భోదించి ఎంతో మందికి అయ్యప్పస్వామి భక్తులుగా తీర్చిదిద్దారు. ఇందుకుగాను ఉత్తమ గురుస్వామిగా సేవలందించినందుకు సెలక్షన్ కమిటీ మెంబర్



వంగ కుమారస్వామి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఈ అవార్డు రావటం పట్ల బుర్ర రామస్వామి మాట్లాడుతూ నాభాధ్యత మరింత పెరిగిందని, నా జీవితం స్వామికే అంకిత మన్నారు. బిఎస్‌పి జాతీయ అధ్యక్షులు నల్ల రాధాక్రిష్ణ, రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతం, జిల్లా అధ్యక్షులు తాటి ఐలన్న, ప్రధాన కార్యదర్శి వంగ కుమారస్వామి, గుండేటి సమ్మయ్య తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

### - తహసీల్దార్ శ్రీనివాస్

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):
అర్హులైన గ్రాడ్యుయేట్లు అందరూ గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్)నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో ఓటరుగా నమోదు కోసం ఫాం 18లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జనరల్ ఓటు హక్కు ఉన్న (సాధారణ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన మండలంలో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటు హక్కు వినియోగించుకున్నప్పటికి ఇప్పుడు ఆ ఓటరు జాబితా చెల్లదని, కొత్తది దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## భూపాలపల్లి సీఐగా బాధ్యతలు స్వీకరించిన నరేష్‌కుమార్

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):



భూపాలపల్లి పట్టణ నూతన సీఐగా నరేష్‌కుమార్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఠాణాలోని పోలీసు అధికారులు, సిబ్బంది ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అలాగే, జంగేడు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌యాదవ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్ర సదానందం, నలిగేటి సతీష్, సదానందం, మదన్‌మోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలి

### -చిట్యాల సీఐ వేణు చందర్

చిట్యాల, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)



మాదకద్రవ్యాలపై యుత అప్రమత్తంగా ఉండాలని సీఐ వేణుచందర్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. డ్రగ్స్ మహమ్మారి చాపకింద నీరులా ప్రవేశించి యువత భవిష్యత్తును చిత్తు చేస్తుందని తెలిపారు. మత్తులో కుంగిపోయి ఆత్మహత్యలకు దారితస్తోందని తెలిపారు. మాదకద్రవ్యాలు నివారణ కోసం ప్రతి ప్రైవేట్ ప్రభుత్వ కళశాలలో కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో ఎస్సై రమేష్, కానిస్టేబుళ్లు సిద్దార్థ, లాల్‌సింగ్, లింగన్న బాలకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రెయిన్‌బో యూత్ చేయూత

తరిగొప్పుల, ఫిబ్రవరి01 (ప్రభాతవార్త) :
మండలపరిధిలోని అక్కరాజుపల్లిలో చింతల పోషయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. గ్రామానికి చెందిన రెయిన్‌బో యూత్ అధ్యక్షుడుఅంకం రాజు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని



గురువారం పరామర్శించి 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఉపాధ్యక్షుడు జొన్నగోని రవీందర్, సభ్యులు బోగం అనూప్, అక్తర్, జొన్నగోని రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీగోడను కట్టించాలి

పాలకుర్తి, ఫిబ్రవరి01 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రహరీగోడ కూలిపోవడంతో పాఠశాల ఆవరణలోకి పందులు, కుక్కలురావడం పరిసరాలు అపరిశుభ్రం కావడంతోపాటు విద్యార్థినిలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ వెంకటేశంకు పాలకుర్తి కాంగ్రెస్‌పార్టీ యువజన సంఘం నాయకులు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కామారపు సునీల్, ఆకుల నాగరాజు, గాంధారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహి ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

### - పదికిలోల కణతి తొలగింపు

కలెక్టరేట్ (మట్వేవాడ), ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త) :



హన్మకొండ బాలసముద్రంలో గల మహి ఆస్పత్రిలో సీనియర్ స్త్రీల వైద్యనిపుణురాలు డాక్టర్ పి.రజని ఆధ్వర్యంలో అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతం చేశారు. పల్లార్‌గూడకు చెందిన కె.వనజ(45) గత కొద్దిరోజుల నుంచి తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ హన్మకొండలోని మహి ఆస్పత్రిని సంప్రదించారు. అనంతరం రోగికి బీపీ, షుగర్ తదితర పరీక్షలు చేసిన అనంతరం స్కాన్‌చేసి కడుపులో కణతిని గుర్తించారు. ఈసందర్భంగా ఆస్పత్రిలోని వైద్యుల బృందం గంటకు పైగా శ్రమించి ఆపరేషన్ విజయవంతం చేసి పదికిలోల కణతి తొలగించి ఆమె ప్రాణాలను కాపాడారు. అనంతరం వైద్యనిపుణురాలు డాక్టర్ రజని మాట్లాడుతూ బాధితురాలు వనజ తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ తన వద్దకు వచ్చిందని, హఠాత్తుగా నొప్పి తలెత్తడంతో స్కానింగ్ నిర్వహించగా కడుపులో పెద్దగడ్డను గుర్తించడం జరిగిందన్నారు. ఈ కేసును చాలెంజ్‌గా తీసుకుని ఎమర్జన్సీ చికిత్సద్వారా సీనియర్ వైద్యులు డాక్టర్ అప్పాల సుధాకర్, డాక్టర్ మహేష్‌కుమార్, ఆస్పత్రి సిబ్బంది సహకారంతో శస్త్ర చికిత్స చేసి కణతిని తొలగించడం జరిగిందన్నారు. ఆపరేషన్ అనంతరం పేషెంట్ ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. ఈవిధంగా తొలగించడం ఉమ్మడి వరంగల్ ఇల్లాలో ఇదే తొలిసారి అని వైద్యులు తెలిపారు. పేషెంట్ వనజ మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో ఈ ఆపరేషన్ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందుకు డాక్టర్ రజనికి రుణపడి ఉంటానని తెలిపారు.

## భవన నిర్మాణ తాపి సంఘం యూనియన్ అధ్యక్షుడిగా రుద్రారపు పైడయ్య గెలుపు

నర్సంపేట, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)
నర్సంపేట పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడి ఎన్నిక కోసం జరిగిన ఈ రోజు ఎన్నికల్లో సమీప అభ్యర్థిపై 206 ఓట్ల మెజార్టీతో రుద్రారపు పైడయ్య గెలుపొందారు. వారికి బీఆర్‌టీయూ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాణాలు అభినందనలు తెలిపి కార్మిక వర్గానికి దన్యవాదాలు తెలిపారు.

## సంక్షేమ పథకాలు అమలు బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యం

నల్లబెల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)



దేశవ్యాప్తంగా సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందాలంటే ఆ పథకం పూర్తిగా అమలు కావాలంటే ప్రధాని నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మహబూబాద్ ఎంపీ నియోజకవర్గ బిజెపి ఆశావాయి అభ్యర్థి గుగులోతు స్వరూప పేర్కొన్నారు. మండలంలోని మేడపల్లి, రాంపూర్ గ్రామాలలో గురువారం ఆమె పర్యటించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాలను స్థానిక ప్రజలకు తెలియజేయడంతో పాటు ఆమె అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నుండి కాంగ్రెస్ పాలన సుమారు 60 సంవత్సరాలు ఉన్నప్పటికీ దేశంలో అభివృద్ధి శూన్యమన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వం పుణ్యమని అభివృద్ధి విషయంలో 100 సంవత్సరాల వెనక్కి వెళ్లామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో ప్రపంచంలోనే మన దేశానికి గుర్తింపు వచ్చిందని ఆమె పేర్కొన్నారు.దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ప్రధాని నరేంద్రమోడీకే దక్కుతుందని ఆమె తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అనేక రంగాలలో స్కాములకు నిలయంగా మారి దేశాన్ని కాంగ్రెస్ నాయకులు దోచుకున్నారని ఆమె ధ్వజమెత్తారు.అవినీతి అంతం బిజెపి పంతంల ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా బిజెపి ప్రభుత్వం నిలబెట్టింది అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాద్ నియోజకవర్గంలోని బిజెపి అభ్యర్థిని గెలిపించి మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని గ్రామస్తులను ఆమె కోరారు.వీరి వెంట బిజెపి మండల నాయకులు, స్థానిక నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన అవగాహన కార్యక్రమం

నల్లబెల్లి, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)



వచ్చే నెలలో జరిగే పదవ తరగతి పరీక్షలపై విద్యార్థులకు ముందస్తు అవగాహన కార్యక్రమం రెండవ రోజు కొనసాగింది.స్కూల్ కాంప్లెక్స్ నోడల్ అధికారి శ్రీనివాసరావు మండలంలోని మేడపల్లి, రుద్రగూడెం, నారక్కపేట గ్రామాలకు చెందిన పాఠశాల విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన పలు సూచనలు చేశారు.పబ్లిక్ పరీక్షలు అంటే భయాందోళనకు ఒత్తిళ్లకు ఆందోళనకు గురికాకుండా కష్టపడి ఇష్టంగా చదువుకొని ముందుకు సాగాలన్నారు.ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయుల సూచనలకు అనుగుణంగా విద్యార్థులు తమకున్న సందేహాలను ఉపాధ్యాయుల దృష్టికి తీసుకువెళ్లి నివృత్తి చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో జిపిఏ 10కై10 వచ్చే విధంగా విద్యార్థులు పరీక్షల్లో పాల్గొనాలన్నారు. ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, రిసోర్స్ పర్సన్ కిషన్, మహేష్ , రాజు, మోహన్ లాల్, కుమారస్వామి, అశోక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,ఫిబ్రవరి1,(ప్రభాతవార్త)

కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని హమాలి కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో గుట్టయ్య అధ్యక్షతన జరిగిన హమాలి కూలి మేస్త్రీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ హమాలి కార్మికులకు కనీస వేతనంగా రూ. 26వేలు ఇవ్వాలని, 50సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి నెలకు రూ. 10వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, భీమా సౌకర్యం కల్పిస్తూ వెల్ఫేర్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం మెమోరాండం వ్యవసాయ మార్కెట్ సెక్రటరికి అందజేశారు. వెంకన్న, రవి, కాంతి, సేవ్య, లక్ష్మణ్, నవీన్, ఐలయ్య, నాగమ్మ, బాలు, లచ్చు, హరి, మని తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## పంచాయతీ పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు

మరిపెడ,ఫిబ్రవరి1,(ప్రభాతవార్త)



మండలంలోని బీమరాజుపల్లి గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ పాలకవర్గం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకొని ఫిబ్రవరి 1న పదవీ విరమణ చేస్తున్న సర్పంచ్ నాతి కృష్ణ ఆధ్వర్యంలో పాలకమండలిని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు ఘనంగా పూలమాల, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి ఉన్నా లేకపోయినా ప్రజలకు సేవ చేసినప్పుడే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారన్నారు. గ్రామ కార్యదర్శి దొంతు లెనిన్, వార్డు సభ్యులు, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో అన్నివర్గాలు పాల్గొనాలి

మహబూబాబాద్,ఫిబ్రవరి1,(ప్రభాతవార్త)



సిఐటియు అనుబంధ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వజ్రం రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు మాట్లాడుతూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా సిఐటియు, జాతీయ కార్మిక సంఘాలు, రైతుసంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, జాతీయ బ్యాంకుల యూనియన్‌లు సమ్మెలో పాల్గొంటారని కార్మికులు, ప్రజలు అధికంగా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, నూనె శ్రీనివాస్, పులిపాక నాగరాజు, రాంబాబు, అంబాల శ్రీనివాస్, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులకు సహకరించాలి

మహబూబాబాద్,ఫిబ్రవరి1,(ప్రభాతవార్త)

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు సరఫరా చేస్తున్నామని నీటి సరఫరాపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నందున పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలో రెండు నల్లాలు, వృధాగా ఉన్న నల్లాల వివరాలు, పన్ను విధింపు తదితర అంశాలపై మున్సిపల్ సిబ్బంది నేటి నుండి సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. నల్లా కనెక్షన్‌కు ధరఖాస్తుతో పాటు ఆధార్, మొబైల్‌నెంబర్ తదితర జిరాక్స్ పత్రాలు జతచేసి ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఆస్తిపన్నులు, నల్లాపన్నులు బకాయిల ఉంటే వెంటనే చెల్లించాలని లేనియెడల వారి నల్లా కనెక్షన్‌ను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.

## వర్సటైల్ విద్యార్థుల క్షేత్రస్థాయి సందర్శన

మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి1,(ప్రభాతవార్త)

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని వర్సటైల్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గురువారం క్షేత్రస్థాయి సందర్శన చేశారు. ఇందులో భాగంగా మండలంలోని పర్వతగిరి గ్రామాన్ని సందర్శించి రైతులను వరినాటు వేసే విధానం, దున్నడం, విత్తనాలు చల్లడం, బురుద పొలాన్ని చదునుచేయడం తదితర అంశాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పంటలపై ఏయే ఎరువులు వేయాలి ఏ విధంగా చల్లాలో వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయంలో లాభ నష్టాలు ఏ విధంగా ఉంటాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మనం తినె భోజనం ఏ విధంగా తయారు అవుతుందో తెలుసుకోవడం సంతోషకరంగా ఉందని విద్యార్థులు తెలిపారు. వారి వెంట పాఠశాల ఉపాధ్యాయత బృందం, సిబ్బంది ఉన్నారు.



## కురవి సర్పంచ్‌కి ఘనంగా వీడ్కోలు

కురవి,ఫిబ్రవరి1,(ప్రభాతవార్త)



రాష్ట్రంలో సర్పంచ్‌ల పదవికాలం పూర్తి అయినందున గురువారం మండలంలోని కురవి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో సర్పంచ్‌తోపాటు వార్డు సభ్యులు, సిబ్బందిని సన్మానించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి దివాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పూర్వ తహశీల్దారు పాల్గొనగా కోఆప్షన్ సభ్యుడు బాదే నాగయ్య మాట్లాడుతూ కురవి గ్రామ సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు 10సంవత్సరాలలో చేయాల్సిన పనిని ఐదు సంవత్సరాలలో పూర్తి చేసి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సునిల్‌రెడ్డి, వార్డు సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ సంగెం భరత్, వెంకన్న, వినోద, కాలేశ్వరి, అరుణ, ఉమ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమనగల్ గ్రామ పాలక వర్గానికి వీడ్కోలు

మహబూబాబాద్,ఫిబ్రవరి1,(ప్రభాతవార్త)



రాష్ట్రంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల పదవికాలం పూర్తి అయిన సందర్భంగా గురు వారం మండల లోని అమనగల్ గ్రామానికి చెందిన సర్పంచ్ పూజారి మంగమ్మవెంకట్, వార్డుసభ్యులను, కోఆప్షన్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల వైస్ ఎంపిపి ఎల్లి మల్లయ్యగౌడ్ మాట్లాడుతూ అమనగల్ గ్రామపంచాయతీ ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చెందిందని గ్రామానికి సర్పంచ్ చేసిన కృషి అభినందనీయం అన్నారు. రాజ్యాంగ బద్ధంగా ప్రజలచే ఎన్నుకోబడిన వారు ప్రజాప్రతినిధులుగా ఐదు సంవత్సరాలు మాత్రమే ఉంటారని కాని వారు చేసిన పనులు ప్రజలకు ఎల్లప్పుడు గుర్తుండిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరి ఉపేందర్‌యాదవ్, ఆరేపల్లి అనిల్, పూజారి శోభ, జక్కుల సుధాకర్, బొళ్ళ సందీప్‌రెడ్డి, పుణ్యమ్మ, ఎల్లయ్య, మంగమ్మ, దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది వీరన్న, బాబా, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హుండిని దొంగలించిన గుర్తుతెలియని దొంగలు

గార్ల, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త):

గుర్తు తెలియని దొంగలు దేవాలయంలోని హుండిని దొంగలించిన సంఘటన బుధవారం మండలంలో జరిగింది. ఎస్సై ఎన్.జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి రాజుతండా పంచాయితీ వద్ద అమృతండాలోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలోని హుండీని రాత్రిసమయంలో గుర్తుతెలియని దొంగలు దొంగలించారని పేర్కొన్నారు. హుండీలో భక్తులు వేసిన కానుకలు సుమారు 10వేల రూపాయలు ఉంటాయని తండా గ్రామపెద్ద మనిషి బాణోత్ గోవింద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా విజయ

మహబూబాబాద్,ఫిబ్రవరి1,(ప్రభాతవార్త)



మహబూబాబాద్ జిల్లా బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షురాలిగా భూక్య విజయ నియామకం అయ్యారు. ఈ మేరకు గురువారం జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు నునావత్ రాధ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూక్య విజయ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించినందున కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషిచేస్తానన్నారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్, తెలంగాణ ఆదివాసి చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్, ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎంపిగా అవకాశం కల్పించాలి

మరిపెడ,ఫిబ్రవరి1,(ప్రభాతవార్త)

గతంలో 2014లో తెలంగాణ ఉద్యమసమయంలో ప్రొఫెసర్ కోదండరాంతో పోరాడానని ఆదివాసీలతో పాటుగా బంజారులకు కూడా సమన్వయం చేయాలని కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ శంకర్‌నాయక్ కోరారు. గురువారం మండలకేంద్రంలోని విశ్రాంతి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమ సమయంలో తన శ్రమకు ఫలితంగా 2014లో టిఆర్ఎస్ నుండి పినపాక టికెట్ ఇచ్చారని ఆ సమయంలో ఓడినా అనంతరం కేసీఆర్ ఆగడాలు చూసి తట్టుకోలేక ప్రశ్నించాలన్నారు. 2017లో కాంగ్రెస్‌లో చేరి సమస్యలు, అవినీతిపై పోరాడాలన్నారు. గత సింగరేణి నుండి ఐఎన్‌టియుసి ట్రేడ్ యూనియన్‌లో 2012లో కార్మిక నాయకుడిగా పనిచేశానని గత ఎన్నికల్లో మంత్రి పొంగులేటి పిలుపుమేరకు సింగరేణి గెలుపుకు కృషిచేశానని అన్నారు. ఈ సారి మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ తనకే కేటాయించి అవకాశం కల్పించాలని కోరారు. ఆయన వెంట ఐఎన్‌టియుసి నాయకుడు వాజిద్ తదితరులు ఉన్నారు.



తొర్రూరు వార్త

# గత పనులపై జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోండి

నల్లబెల్లి, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)
జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గతంలో జరిగిన పనులపై 90 లక్షల రూపాయల అవినీతికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.సంపత్ రావుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 2007-2008 సంవత్సరంలో జరిగిన మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో ఆనాటి సామాజిక తనిఖీ ప్రజావేదిక ద్వారా రూ.90 లక్షల రూపాయల అవినీతి జరిగిందని అప్పటి ప్రాజెక్టు డైరెక్టర్ డీఎన్ జగన్ ఆధారాలతో తెలియజేశారని వారు గుర్తు చేశారు. ఈ అవినీతికి భాగ్యం చేస్తూ అప్పటి టెక్నికల్ అసిస్టెంట్లను ఉద్యోగాల నుండి తొలగించడం జరిగిందని అదేవిధంగా బాధ్యులైన



అప్పటి సర్పంచులపై చర్యలు తీసుకోకపోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా 2006 సంవత్సరం నుండి 2011 సంవత్సరం వరకు సర్పంచులుగా కొనసాగిన వ్యక్తులపై చర్యలు తీసుకోవడంతో పాటు దుర్వినియోగమైన జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన రూ.90లక్షల రూపాయలను రికవరీ చేయాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై ఉన్నతాధికారులకు తెలియజేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు వారి ఆదేశాల మేరకు సమగ్ర విచారణ చేపడతామని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సంపత్ రావు హామీ ఇచ్చారు.

## పుణ్యానికి పోతే పాపం ఎదురొచ్చింది

**-తండ్రి అస్థికలను కలపడానికి**

**కాళేశ్వరం పోతే విషపు పండ్లు ఇచ్చారు**

**-ఎల్కతుర్తి ఆంధ్రప్రభ రిపోర్టర్‌కు జరిగిన అవమానం**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:
మండల కేంద్రంలో జరిగిన ఘటన వివరాల వెళితే మండల కేంద్రంలో ఉన్నటువంటి ఆంధ్రప్రభ రిపోర్టర్ జనగానీ ప్రవీణ్‌కు వారి యొక్క తండ్రి ఇటీవల మరణించగా తన తండ్రి ఆస్తికలను కలుపుటకు కుటుంబ సమేతంగా కాళేశ్వరానికి వెళ్లగా కాళేశ్వరానికి వెళ్లి అస్థికలను కలిపిన అనంతరం భోజనం చేసే సమయంలో ఒక సాదు గుర్తు తెలియని వ్యక్తి మా వద్దకు వచ్చి మాకు తెలియని పండ్లు ఇచ్చి ఇవి తినండి వీటిని తినడం వల్ల ఆయుష్షు పెరిగి ఆయురారోగ్యాలతో ఉంటారని మాతో చెప్పగా అతడు చెప్పిన విధానాన్ని పాటించగా మా అమ్మ, మా అత్తమ్మ, మా భార్య కొంతమంది తినగా, కొంతమంది పళ్ళను దాచి పెట్టుకోగా తిన్న వ్యక్తులు తిరుగు ప్రయాణం చేసి మార్గమధ్యలో కళ్ళు తిరిగి కాళ్ళు గుంజడం మొదలుపెట్టిందని తన్న వ్యక్తులు అశ్వస్థాకు గురైనారు. వాహనాన్ని దిగడంలో నిరుత్సాహం చెందారని విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులతో కలిసి ఏంజిఎంకు తరలించగా వారి దగ్గర ఉన్న విషముట్టి పండ్లను డాక్టర్లకు చూపించగా విషముట్టిక పండుగ గుర్తించారని, పండ్లను తినడం వలన మరణిస్తారని, డాక్టర్లు తెలుపగా వారు స్పీడ్‌గా వైద్యం అందించారని అన్నారు. ప్రస్తుతం తీవ్ర అనారోగ్యానికి గురైనారని ప్రవీణ్ అన్నారు. కాళేశ్వరానికి పుణ్యానికి పోతే పాపం ఎదురైందని ఆవేదన చెందారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తండోప తండాలుగా వస్తు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని బాధితుడు ప్రవీణ్ అన్నారు. కాళేశ్వరానికి పోయే వ్యక్తులు జాగ్రత్తగా ఉండాలని, అక్కడ ఉన్న సాధువులు, ఇతరులు ఎవరైనా పండ్లు ఇచ్చిన, స్వీట్లు ఇచ్చిన తీసుకోకూడదని, ఇటీవల ఒకతను కాళేశ్వరంకి వెళ్లి మృత్యువాత పడ్డాడని, అలాగే కాళేశ్వరంలో ఉండే వ్యక్తులు పరిశీలించి దూరంగా ఉంచాలని ఆవేదన వ్యక్తం చేస్తూ పత్రికకు తెలియజేశారు.

## వేణు కుటుంబానికి దాతల చేయూత

చెన్నారావుపేట, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)
కళాకారుడు ప్రైవేటు పాఠశాల వ్యాన్ డ్రైవర్ కనుకుల వేణు కుటుంబానికి దాతలు చేయూత అందించారు. మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన కనుకుల వేణు చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకులంలో వ్యాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల వేణు గుండెనొప్పితో మృతిచెందిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతలు ముందుకు వచ్చిరు. ఈ మేరకు సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి రూ.60వేలు, సిద్దార్థ ఉపాధ్యాయులు, డ్రైవర్స్ కలిసి. 60వేలు, నెక్కొండ మండలం నాగారంకు చెందిన గ్రామస్తులు రూ.57వేలను అందించారు. ఈ కుటుంబానికి అందులో రూపాయలు 1,50,000లను ఫిక్స్‌డిపాజిట్ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అందె కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు డ్రైవర్స్ యూనియన్, మండల అధ్యక్షుడు పాశం మల్లికార్జున్, లక్క రాజు, బాదావత్ రమేష్, రాఘవులు, టేకుల స్వామి, ప్రశాంత్, సునీల్, ముప్పిడి స్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పనులను వేగవంతం చేయాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)
గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పనులు వేగవంతం చేయాలని ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. గ్రామాల్లో పనులు ప్రణాళికతో చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడాలన్నారు. వలసలు నివారించి ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రమేష్, సతీష్, దిలీప్‌కుమార్, పులి రగుపతి, ఎస్‌కే యాస్మిన్, వాణి, సరిత, కావ్య, స్రవంతి, రజియా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి చిత్రలేఖనంలో దుగ్గొండి విద్యార్థిని ప్రతిభ

దుగ్గొండి, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)
మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని వానరాసి అర్చన చిత్రలేఖనంలో జిల్లా స్థాయి తృతీయ బహుమతిని గెలుపొందిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలు హన్మకొండ లష్కర్‌బజార్ ఫారెస్టు డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వానరాసి అర్చన చిత్రలేఖనంలో తృతీయ బహుమతిని గెలుపొందారన్నారు. అనంతరం విద్యార్థిని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుశీల, జనార్దన్, వీరభద్రయ్య, మహేష్, సంధ్యారాణి, అజీజ్, అహ్మద్, జుమ్మిలాల్, రజిని, కరుణ, అరుణ, నరేష్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో పురుగుమందు సేవించిన వ్యక్తి

గార్ల, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త):



విజిలెన్స్ అధికారుల దాడు లతో మనస్థాపానికి గురై ఒ వ్యక్తి పురుగుమందు సేవించిన సంఘటన మండలంలో గురువారం జరిగింది. బాధితుడి భార్య శారద తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి మర్రిగూడెం పంచాయితీ చిన్నసరిహద్దు తండాకు చెందిన తన భర్త బాణోత్ వీరన్న గ్రామంలో వాటర్‌ప్లాంట్ నడుపుతు కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ప్లాంటుకు పెట్టిన విద్యుత్ మీటర్ రీడింగ్ ప్రకారం జనవరి27న 10వేల రూపాయలు బిలులన చెల్లించినట్లు, అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారని గురువారం ఉదయం విజిలెన్స్, విద్యుత్ అధికారులు ఇంటికి వచ్చి బిల్లు కట్టాలని ఒత్తిడి చేయడంతో మనస్తాపానికి గురై పురుగుమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు హుటాహుటీనా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా ప్రథమచికిత్స అందించగా మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఓ ప్రవేట ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. బిల్లు చెల్లించాలని ఒత్తిడికి పురుగుమందు తాగడానికి కారణమైన సంబందిత అధికారులపై పోలీస్‌స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు. ఆమే తెలిపారు. విజిలెన్స్ అధికారి ఎడి వివరణ: ఈవిషయమై విజిలెన్స్ అధికారి ఎడి నాగరాజును వివరణ కోరగా గ్రామంలో వీరన్న అక్రమంగా విద్యుత్ చౌర్యం చేస్తున్నాడని గ్రామస్తులు కొందరు వరంగల్ కార్యాలయంలో పిర్యాదుచేశారని, ఈవిషయమై పరిశీలనకు వెళ్ళగా బాధితుడు పురుగుమందు సేవించడానికి యత్నించగా అడ్డుకొని ఆసుపత్రికి తరలించామని తెలిపారు. బాధితుడు వీరన్న విద్యుత్ బకాయి 56వేల రూపాయలు ఉన్నట్లు విద్యుత్ ఏఈ మహేందర్‌బాబు తెలిపారు.

## జల్లి గ్రామంలో బెల్ట్‌షాప్ సీజ్

**-5,610 రూపాయలు మద్యం స్వాధీనం**



చెన్నారావుపేట, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)
మండలంలోని జల్లి గ్రామంలో బెల్ట్‌షాపును సీజ్ చేసినట్లు చెన్నారావుపేట ఎస్ఐ, పస్తం శ్రీనివాస్ గురువారం తెలిపారు. త్వరలో జరుగనున్న ఎంపి ఎన్నికల నేపథ్యంలో వరంగల్ సీపీ అంబర్‌కిషోర్‌ఝా ఆదేశాల మేరకు జల్లి గ్రామంలో బెల్టుషాపులపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలో నూనె శ్రీనివాస్‌కు చెందిన బెల్ట్‌షాపును సీజ్ చేసినట్లు తెలిపారు. అలాగే బెల్ట్‌షాపులో ఉన్న 5610 రూపాయల మద్యాన్ని స్వాధీనం చేసుకొని బెల్ట్‌షాపు నిర్వాహకుడు నూనె శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గ్రామాలలో బెల్టుషాపులు నిర్వహిస్తే దాడులు నిర్వహించి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

**-రేషన్ బియ్యం పట్టివేత....**

ద్విచక్ర వాహనంపై రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరళిస్తుండగా పట్టుకున్నట్లు చెన్నారావుపేట ఎస్ఐ పస్తం శ్రీనివాస్ గురువారం తెలిపారు. మండలంలోని రామన్నకుంటతండాకు చెందిన సపావట్ యాకుబ్ తన ద్విచక్ర వాహనంపై క్వింటన్నర రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరళిస్తుండగా జల్లి గ్రామం వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనాన్ని పట్టుకున్న బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా సపావట్ యాకుబ్‌పై నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

## సాధారణ డ్రైవింగ్ సజీవంగా ఉంచుతుంది

**చిట్యాల సిఐ వేణు చందర్**

మొగుళ్ళపల్లి,ఫిబ్రవరి01,(ప్రభాతవార్త):
వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం,అతివేగం తగదని సాధారణ డ్రైవింగ్ సజీవంగా ఉంచుతుందని,అతి వేగం ప్రాణాలు తీస్తుందని చిట్యాల సి.ఐ వేణు చందర్ వాహనదారులకు సూచించారు.గురువారం మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్బంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు.సిఐ మాట్లాడుతూ..రోడ్డు భద్రతలను పాటించక పోవడం,అతి వేగం ప్రమాదకరమని తెలిసినా,అదే చేస్తూ ప్రాణాలు కోల్పోయి ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు పుత్రశోకం మిగిలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అతి వేగం పనికి రాదని,పోయిన ప్రాణం తిరిగిరాదని,దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతలను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాదవ్ గౌడ్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతి సక్రమ నిర్వహణకు సహకరించాలి

*గూడూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన గూడూరు మేజర్ గ్రామపంచాయతి పరిధిలో అన్ని రకాల నిర్వహణ పనులు సక్రమంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్ కోరారు. పాలకవర్గ పదవీకాలం ముగిసిన నేపథ్యంలో గురువారం గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ సభ్యుల వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతి ప్రత్యేకాధికారిగా తనకు భాధ్యతలు అప్పగించినందున వీడ్కోలు పొందుతున్న పాలకవర్గ సభ్యులు, సర్పంచ్, ఉపసర్పంచ్‌లు తమకు తగిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎంపిడిఓ రోజారాణి మాట్లాడుతూ ఐదేళ్లపాటు ఈ పాలకవర్గం ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా తమ పాలనను కొనసాగించిందని అభినందించారు. సర్పంచ్ రమేష్‌నాయక్ మాట్లాడుతూ ఐదేళ్ల పాటు సర్పంచ్‌గా తన విధి నిర్వహణకు సహకరించి తమ ఆశీస్సులు అందించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులను పంచాయతి సిబ్బంది, ఎంపిటిసి సభ్యులు, అధికారులు, గ్రామీణ వైద్యుల సంఘం ప్రతినిధులు, వైద్య సిబ్బంది పూలదండలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రోజారాణి, ఎంపిటిసి సభ్యులు



కత్తి స్వామి, నూకల రాధికసురేందర్, సర్పంచ్ రమేష్‌నాయక్, ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్, పంచాయతి కార్యదర్శి భీమానాయక్, పెసా ఉపాధ్యక్షుడు కిషన్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని మట్టెవాడ, పొనుగోడు తదితర గ్రామాల్లో కూడా పదవీకాలం ముగిసిన సర్పంచ్‌లను, పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

*గూడూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

గూడూరు మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఇందులో ఇద్దరికి కాళ్లు విరగడంతో గూడూరు సిహెచ్‌సిలో ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కొరకు వరంగల్ తరలించి అక్కడి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన కొన్ని కుటుంబాల వారు మానుకోటలో జరిగిన ఓ శుభకార్యానికి వెళ్లి ఆటోల్లో తిరిగి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. సబ్‌స్టేషన్ సమీపంలో వెనకవైపు నుండి ద్విచక్రవాహనంపై వస్తున్న మచ్చర్ల గ్రామానికి చెందిన యువకుడు ఆటోట్రాలీని ఢీకొట్టడంతో ట్రాలీలో వెనక కూర్చొని ఉన్న ఎస్సీ కాలనీకి చెందిన బోడ లక్ష్మి, బొడ్డు లలితకు కాళ్లు విరిగి తీవ్రగాయాలు కాగా మైదం అనితకు ఒక పాదానికి గాయాలయ్యాయి. కాళ్లు విరిగిన లక్ష్మి, లలితలను వరంగల్‌కు తరలించారు. ద్విచక్రవాహనం నడిపిన యువకుడు కూడా గాయపడగా అతనికి సిహెచ్‌సిలో ప్రథమ చికిత్స అందించి నర్సంపేటకు తరలించారు. ప్రమాదం నేపథ్యంలో గూడూరు సిహెచ్‌సి ప్రాంగణం వద్ద రాత్రి 10.30 గంటల వరకు స్వల్ప ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. గాయపడిన యువకుడిని నర్సంపేటకు తరలించే క్రమంలో వాగ్వివాదం చోటు చేసుకుంది. పోలీసులు సంయమనం పాటించి ఇరువర్గాల వారికి నచ్చచెప్పి అక్కడి నుండి పంపించివేసారు. గాయపడినవారి కుటుంబ సభ్యులు ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## గుండెంగ గ్రామాభివృద్ధికి సహకరించాలి

*గూడూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*



మండలంలోని గుండెంగ గ్రామంలో అభివృద్ధి పనుల కొరకు ప్రభుత్వ నిధులు మంజూరు చేయించి సహకరించాలని పదవీ విరమణ చేసిన ఆ గ్రామ సర్పంచ్ రవిసింగ్‌రాథోడ్ ఎమ్మెల్యే మురళీనాయక్‌కు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మానుకోటలో గురవారం ఎమ్మెల్యేను కలిసి ఆయనకు వినతిపత్రం అందజేసారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్ల నిర్మాణాల పనుల ప్రగతికి, త్రాగునీటి సౌకర్యాలను మెరుగు పరచేందుకు ఎమ్మెల్యే చొరవ చూపి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు రవిసింగ్‌రాథోడ్ విలేకరులకు తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతి పరిధిలో వ్యవసాయ మోటార్ల కనెక్షన్ కొరకు చేపట్టిన త్రిఫేస్ విద్యుత్ లైన్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన వాటిని పూర్తి చేయించాలని విజ్ఞప్తి చేసారు. అవసరమున్న చోట ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయించాలని కోరినట్లు తెలిపారు.

## ధర్మకర్తల మండలి నియామకం కోసం ప్రకటన

*నర్సింహులపేట,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో చిన్న తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి నియామాకం కోసం కమీషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైద్రాబాద్ వారి సూచన మేరకు అసక్తి కలిగిన వారు 20 రోజుల్లోపు ధరఖాస్తులను సమర్పించుకోవాలని ఆలయ ఈఓ వేణుగోపాల్ తెలిపారు.

## రేషన్ దుకాణాలు సక్రమంగా నిర్వహించాలి

*గూడూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*



గ్రామాలలో ప్రభుత్వ రేషన్ దుకాణాలను డీలర్లు సక్రమంగా నిర్వహించాలని తహసిల్దార్ అశోక్‌కుమార్ ఆదేశించారు. స్థానిక తహసిల్ కార్యాలయంలో గురువారం మండలంలోని ప్రభుత్వ రేషన్ దుకాణాల డీలర్లతో తహసిల్దార్ సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. డీలర్లు తమ దుకాణాల్లో స్టాకు నిర్వహణలో అవకతవకలు లేకుండా చూసుకోవాలని, అవసరమైన బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా ఇకెవైసి పూర్తి చేయాలని కోరారు. కొంతమందికి బయోమెట్రిక్ రావడంలేదని డీలర్లు తెలపడంతో అలాంటి సమస్యలను తహసిల్ కార్యాలయంలో పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిటి కోమల, ఆర్ఐలు మల్లయ్య, షబానా తదితరులు పాల్గొన్నారు.

## మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలి

*కేసముద్రంరూరల్, ఫిబ్రవరి1, ప్రభాతవార్త*

మండలంలోని కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వ్యవహార శైలి సక్రమంగా లేదని విద్యాబోధన అస్తవ్యస్తంగా తయారైందని పిల్లల తల్లిదండ్రులు మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలని కోరుతూ పాఠశాల ఎదురుగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల హాస్టల్‌లో కనీస వసతులు లేవని తమ పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు పూర్తి విచారణ చేపట్టి పాఠశాలలో విద్యాబోధనను గాడిలో పెట్టాలని, అన్ని వసతులు కల్పించాలని వారు కోరారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## హైదరాబాద్ ధర్నాను విజయవంతం చేయాలి

*కేసముద్రం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*



ఈనెల 8న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ఆలిండియా వర్కర్స్ రెసిస్టెన్స్‌డే ధర్నాకు కార్మికులు పెద్దెత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ కోరారు. కేసముద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రామిక ప్రజలపై స్వదేశి, విదేశి బడా పెట్టుబాడిదారులు, ఫాసిస్టు శక్తుల దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనంగా నెలకు రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలని, విద్య, వైద్య, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేసారు. హమాలీ కూలీ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేసి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ, కూలీ యూనియన్ ఉపాధ్యక్షుడు సకినాల ఐలయ్య, మిట్టగడుపుల వెంకన్న, బండిరాజు, పయ్యావుల అనిల్, సంజీవ, సురేష్, కృష్ణ, రాధ, సమ్మక్క, శోభ, రుక్కమ్మ, నీల, సుమతి, సోనా, కమల, తార, రాధిక, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## మానవహక్కుల సంఘం జిల్లా అధ్యక్షునిగా మహేష్

*ఇనుగుర్తి,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*



జాతీయ మావన హక్కుల కమీషన్ మహాబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన నామాల మహేష్‌ను నియమంచినట్లు మావన హక్కుల కమీషన్ జాతీయ అధ్యక్షులు మంగళంపెల్లి హుస్సేన్ ఓ ప్రకటనలో తెలిపారు.

## గ్రామాల అభివృద్దిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

*నర్సింహులపేట,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

గ్రామాల అభివృద్దిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని ఎంపిపి టేకుల యాదగిరిరెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌ల విడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.....సర్పంచ్‌లు గ్రామాల ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ,ప్రజల కష్టసుఖాల్లో బాగస్వామ్యం అవుతూ ప్రజల్లో మమేకమయ్యారన్నారు.గ్రామాల అభివృద్ది అనునిత్యం పాటుపడ్తూ గ్రామాల అభివృద్దికి సేవలందించారని,వారి సేవలను ప్రజలు మరిచిపోరన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భారతి,తహశీల్దార్ వివేక్,వైస్ ఎంపిపి దేవేందర్‌నాయక్,డిఈ నర్సింగ్ నాయక్,పంచాయతీ అధికారి సోంమ్లా నాయక్,తొర్రూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ టేకుల యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపునకు ప్రణాళికలు



మొదటి పేజీ తరువాయి

మాట్లా డారు. గత నెలలో 4.77 లక్షల టన్నులకు గాను 4.13 లక్షల టన్నులు చేసి 87 శాతం నమోదు చేయటం జరిగిందన్నారు. గడచిన జనవరి మాసంలో కేటికే 1లో 26000 టన్నులకు గాను 17195, కేటికే 5లో 33000 కు 17109, కేటికే 6లో 19000 కు 9423, కేటికే 8లో 39000కు 14327, అండర్ గ్రౌండ్‌లో 117000కు 58048, కేటికే ఓసీపీ 02లో 160000కు 169429, కేటికే ఓసీపీ 03లో 200000 కు 185479 టన్నుల ఉత్పత్తి చేశామన్నారు. రానున్న మూడు మాసాల్లో ఉత్పత్తి పెంచటం కోసం చర్యలు చేపట్టడం జరి గిందని, అండర్ గ్రౌండ్ గను లలో బాటం యాష్‌ను నింపటం కోసం కార్పోరేట్ నుండి టెండ ర్లను పిలిచామని, ఓసీపీలలో మరింత ఉత్పత్తిని పెంచటం కోసం ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రతి ఏటా 35 లక్షల టన్నుల ఉత్పత్తి చేయటం వలన భూపాలపల్లి ఏరియాలో నష్టాలను తగ్గించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. విధులకు హాజరయ్యే కార్మికుల తమ పని సమయంలో పూర్తిగా విధులు నిర్వహించాలని కోరారు. రక్షణ విషయంలో జాగ్రత్తలు పాటిస్తూ ఉత్పత్తి చేయాల న్నారు. భూపాలపల్లి ఏరియాలో ఇప్పటికే 47 మంది కార్మికులు డిస్మిస్ కాగా మరో 55 మంది విధులకు రెగ్యూలర్‌గా హాజరు కానందున డిస్మిస్‌కు సిద్ధంగా ఉన్నారన్నారు. పలుమార్లు వారి కుటుంబాలను పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించినా వారి ప్రవర్తనలో మార్పు రాలేదని, యధావిధిగా గైర్హాజర్ అవుతున్నారని అన్నారు. సింగరేణిలో ఉద్యోగంను కాపాడుకోవటంతో పాటు కుటుంబ సభ్యుల కోసమైన విధులకు హాజరు కావాలని సూచించారు. కారుణ్య నియామకాల విషయంలో వెంటవెంటనే ఇచ్చే విధంగా, పదవి విరమణ చేసిన ఉద్యోగులు టర్మినల్ బెనిఫిట్స్‌ను సత్వరమే అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో ఏజీఎం జోతి, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డివైపీఎం బోడ శ్యాంప్రసాద్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సీజే సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ ముందు లొంగిపోయిన మావోయిస్టు దంపతులు

మొదటి పేజీ తరువాయి

బుధవారం లొంగిపోయారు. భద్రాద్రి జిల్లా చర్ల మండలం బుర్గంపాడు గ్రామానికి చెందిన సుపభీమ అలియాస్ సంజు, అతని భార్య ముచ్చికి దుల్లో అలియాస్ సోని దంపతులు మావోయిస్టు పార్టీ సిద్దాంతాలకు విసిగిపోయి లొంగిపోయినట్లు ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు. సంజు అనే వ్యక్తి బుర్గుపాడు గ్రామంలో కూలీగా పనిచేసేవాడని, ఈ క్రమంలో సోడి జోగా మిలిషియా కమాండర్ తన అమాయకత్వాన్ని ఆసరగా చేసుకొని పార్టీలో చేరేందుకు ప్రేరేపించాడని అన్నారు. పార్టీలో చేరి చర్ల ప్రాంతంలో మిలిషియా సభ్యునిగా పనిచేశాడు. ఆ తరువాత అతడు మూడు సంవత్సరాలు పనిచేసి సెక్షన్ కమాండర్ గా పదోన్నతి పొందాడు. అతని భార్య ముచ్చికి దుల్లో అలియాస్ సోని కూడా 2018 లో అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లింది. ఆమెకు కుటుంబం లేనందున మావోయిస్టు పార్టీకి చెందిన రమేష్ మాటల కారణంగా ఆమె పార్టీలో చేరి 2022 లో పీపీసీవాసీఎం పదోన్నతి పొందింది. వీరిపై బీజాపూర్ జిల్లా ఎల్మిడి పి.ఎస్ పరిధిలో బెచ్చిరాకు మడుగులో జరిగిన ఎదురుకాల్పుల సంఘటన బీజాపూర్‌లో బాసగూడ పిఎస్ పరిధిలో తిమ్మాపూర్ పుట్కేల్ దాడిలో ఇద్దరు పోలీసులు మరణించిన సంఘటనతో పాటు పలు కేసుల్లో నిందితుడని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నక్సల్స్ జనజీవన ప్రవంతిలో కలిసి పోయి ప్రశాంత జీవనం సాగించాలని తెలిపారు. లొంగిపోయిన నక్సల్స్‌కు ప్రభుత్వం తరపున పునరావాస చర్యలు తీసుకుంటామని, వారికి పోలీసులు అండగా ఉంటామని అన్నారు. నక్సల్స్ పార్టీ సిద్దాంతానికి ఆకర్షితులు కావద్దని, జీవితాలు పాడుచేసు కోవద్దని ఆయన సూచించారు.



# మేడారం వచ్చే భక్తులకు అటవీశాఖ రుసుమునుంచి మినహాయింపు

**- ఈనెల 2నుంచి 29దాకా పర్యావరణ రుసుము నిలిపివేత**

**-అటవీ పర్యావరణ, దేవాదాయశాఖమంత్రి కొండా సురేఖ**

*కలెక్టరేట్ (ములుగు), ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త) :*

త్వరలోజరగబోయే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటుందని జాతర ముగిసె వరకు అక్కడ అటవీశాఖ వసూలు చేస్తున్న పర్యావరణ రుసుమును నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని అటవీ పర్యావరణ, దేవాదా శాఖ మంత్రి కొండా సురేఖ సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుందని మంత్రి తెలిపారు. ఈనెల 2నుంచి 29తేదీ వరకు పర్యావరణ రుసుము వసూలు నిలిపివేస్తున్నట్లు అటవీశాఖ తెలిపింది. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారు. దీంతో జాతరకు వచ్చే వాహనాలు రద్దీ నియంత్రణ కూడా కొంత మేరకు సులువు అయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం ములుగు జిల్లా అటవీఅధికారి తక్షణ చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో తెలిపారు. ఏటూరు నాగారం అభయారణ్యం పరిధిలో పస్రా, తాడ్వాయి, ఏటూరు నాగారం నుంచి వచ్చే వాహనాల ఉంచి నామమాత్రపు పర్యావరణ రుసుమును ఇప్పటిదాకా అటవీశాఖ వసూలు చేస్తుంది. ఇలా వచ్చే ఆదాయంలో అటవీప్రాంతాల రక్షణకు ప్లాస్టిక్‌ను తొలగించేందుకు వన్యప్రాణుల రక్షణకు అటవీశాఖ వినియోగిస్తుంది. అయితే వివిధ వర్గాలనుంచి విజ్ఞప్తి మేరకు జాతర ముగిసే దాకా ఈ ఫీజు వసూలు నిలిపివేస్తున్నారు. జాతరకు వచ్చే భక్తులు అటవీ ప్రాంతాన్ని వీలైనంత పరిశుభ్రంగ ఉంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అటవీశాఖ కోరింది.

# నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలి

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి వినతిపత్రం**

*కలెక్టరేట్ (ములుగు), ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త) :*

ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులందరిని రెగ్యు లర్ చేయాలంటూ వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట రమణకు గురువారం నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్‌ఖన్నా వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులందరిని రెగ్యులర్‌తో పాటు సమానపనికి, సమాన వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, హెల్త్‌కార్డ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఈ సమ్మెలో ఎన్‌హెచ్‌ఎం అల్ క్యాడర్స్ ఉద్యోగులు అందరు తప్పని సరిగా పాల్గొనాలని సూచిం చారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ నూర సంపత్ కుమార్, సందీప్‌కుమార్, శ్యాంకుమార్, మురళి, సుదర్శన్, పృథ్వి, అజ్మీర విజయనాయక్, బండిరాజేష్ పాల్గొ న్నారు.



## ఈనెల 4న మెపా ఆద్వర్యంలో జాబ్ మేళా

*భూపాలపల్లి, ఫిబ్రవరి01, (ప్రభాతవార్త)*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని న్యూసైన్స్ డిగ్రీ కాలేజీలో ఈనెల 04న మెగా జాబ్ మేళా నిర్వహించటం జరుగుతుందని మెపా జిల్లా ఉపాధ్యక్షుడు చెక్క బాబురావు ముదిరాజ్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మెపా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై జాబ్ మేళాను ప్రారంభించటం జరుగు తుందని, ఈ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకో వాలని కోరారు. వివరాలకు 8106273369, 9701011801 సంప్రదించవలని కోరారు.

## నేటి నుండి పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు

*గూడూరు, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)*

గ్రామపంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ఈనెల 2 నుండి మండలంలోని 39 గ్రామపంచాయతీలలో ప్రత్యేకాధి కారుల పాలన కొనసాగనుంది. ఈమేరకు మండలానికి చెందిన వివిధ శాఖల గెజిటెడ్ అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. గ్రామపంచాయతీల వారీగా నియమించిన ప్రత్యేకాధికారుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గూడూరు మేజర్ పంచాయతీతో పాటు బ్రాహ్మణపల్లి, ఏపూరు గ్రామాలకు ప్రత్యేకాధికారిగా తహసీల్దార్ అశోక్‌కుమార్ కొనసాగనుండగా భూపతిపేట, వెంగంపేట గ్రామ పంచాయతిలకు ప్రత్యేకాధికారిగా ఎంపిడిఓ రోజారాణి కొనసాగనున్నారు. మిగతా పంచాయతీలకు సంబంధించి గోవిందాపురం, నాయకపల్లి, పాటిమీదితండా పంచాయతీలకు ఎంపిఓ చంద్రమోహన్, బొద్దుగొండ, మట్టెవాడ, ఊట్ల గ్రామాలకు ఎఫ్ఆర్వో సురేష్, పడమటితండా, రాములు తండా, చిర్రకుంటతండాలకు పిఆర్ డిఇఇ రాజలింగం, రాజనపల్లి ఇరిగేషన్ ఇఇ శేఖర్, కొల్లాపురం, జగన్నాయకులగూడెం, దుబ్బగూడెం గ్రామాలకు డిటి కోమల, అప్పరాజుపల్లి, జంగుతండా, బొల్లెపెల్లి గ్రామాలకు పిఆర్ ఎఇ యశ్వంత్, దామరవంచ, చక్రుతండా పంచాయతీలకు దమరవంచ గురుకులం ప్రిన్సిపాల్ ముత్తయ్య, గాజులగట్టు, మదనాపురం గ్రామాలకు డిపిఎంఒ లవరాం, తీగలవేణి, లక్ష్మీపురంలకు తీగలవేణి హైస్కూల్ హెచ్ఎం షేక్ అబ్దుల్ ఫరూక్, అయోధ్యాపురం, పొనుగోడు గ్రామాలకు అయోధ్యాపురం హైస్కూల్ హెచ్ఎం రవికుమార్, సీతానాగారంకు అక్కడి ఎహెచ్ఎస్ హెచ్ఎం గాంగునాయక్, మచ్చర్లకు అక్కడి హైస్కూల్ హెచ్ఎం మంగీలాల్, హనుమాన్‌తండా, ఎర్రకుంటతండా గ్రామాలకు మట్టెవాడ ఎహెచ్ఎస్ హెచ్ఎం వీరులాల్, గుండెంగ, తేజావత్‌రాంసింగ్‌తండా పంచాయతీలకు భగీరథ ఎఇ దినేష్, లైన్‌తండాకు బాలికల ఎహెచ్ఎస్ హెచ్ఎం సాయిబాబా, కోబల్‌తండా, చిన్నఎల్లాపురంలకు వెటర్నరీ వైద్యాధికారి రాము, మర్రిమిట్టకు బాలికల హైస్కూల్ హెచ్ఎం సుజాతలను నియమించారు. గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులు తమకు అందినట్లు మండల పరిషత్ అధికారులు తెలిపారు.

## విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్**

*జనగామ టౌన్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త) :*



విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చు కోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా గ్రంథాలయ కార్యా లయాన్ని ఆయన సంద ర్శించా రు. ఈసందర్భంగా విద్యా ర్థులతో ఆయన మాట్లా డారు. మోటివేషన్ తరగతులను నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా విద్యార్థులు చదువు కోవడానికి వీలుగా కుర్చీలు, రైటింగ్‌ప్యాడ్లను అందిస్తా మన్నారు. అలాగే విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయాలను సమకూర స్తామని తెలిపారు. అంతకు ముందు కార్యా లయంలోని దస్త్రా లను ఆయన తనిఖీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జీ డీఈఓను కలిసిన ఎస్టీయు

*ములుగు, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త) :*

ములుగు జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎఫ్ఏసీ ఇంచార్జీగా నియమితులైన అబ్దుల్ హై బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ములుగు జిల్లా ఎస్టీయు అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసుదన్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు డీఈఓకు ములుగు జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకుపోగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా ఉపాధ్యక్షుడు మూడ్ కిషన్ సింగ్, వెంకటాపూర్, గోవిందరావుపేట మండల బాధ్యులు జన్ను శ్యాంసన్, కార్యవర్గ సభ్యులు లకావత్ బాలాజీ పాల్గొడం జరిగింది.